సామాన్యుల గొంతుక - సకల జనుల వేదిక

జనగణమన

సోమవారం 19-10-2026 హైదరాబాద్ సంపుటి : 01
Circulated in Telangana & Andhra Pradesh సంచిక : 169
దినపత్రిక
వెల : రూ.5.00 పేజీలు : 08
www.janaganamanadaily.com

నేటి మీ కపిల్‌చిట్స్ తో సభ్యత్వం ఓ మంచి ఆర్థిక నేస్తంతో బంధుత్వం
KAPIL GROUP
Creating Value Cultivating Trust
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
46 Years
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం
srisharanamedia.in

నేడు 'ఫ్యూచర్ సిటీ'లో సీఎం రేవంత్ పర్యటన..

నూతన పోలీస్ కమిషనరేట్ ప్రారంభోత్సవం



హైదరాబాద్, జనగణమన బ్యూరో:రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'ఫ్యూచర్ సిటీ' అభివృద్ధి, శాంతిభద్రతల పరిరక్షణ దిశగా రేపు మరో కీలక ఘట్టం చోటుచేసుకోనుంది. సీఎం రేవంత్ రెడ్డి నేడు ఫ్యూచర్ సిటీ పరిధిలో విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా పలు కీలక ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల్లో పాల్గొననున్నారు.

ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ప్రారంభోత్సవం..నేడు మధ్యాహ్నం 3:30 గంటలకు ఇబ్రహీంపట్నంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌ను సీఎం రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ ప్రాంతంలో శీఘ్రగతిన పెరుగుతున్న పారిశ్రామిక, సాంకేతిక అవసరాలకు అనుగుణంగా భద్రతను బలోపేతం చేసేందుకు ఈ కమిషనరేట్ ఎంతగానో ఉపయోగపడనుంది. ఇక యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించేందుకు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని సీఎం సందర్శించి, అక్కడ జరుగుతున్న పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు.

NIUM క్యాంపస్‌కు శంకుస్థాపన..

ఆ తర్వాత ఫ్యూచర్ సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యునానీ మెడిసిన్ నూతన క్యాంపస్ నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి భూమిపూజ చేసి శంకుస్థాపన చేయనున్నారు. పర్యటన ముగింపులో భాగంగా ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్, మౌలిక వసతుల కల్పన, కనెక్టివిటీ, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఇబ్రహీంపట్నం, ఫ్యూచర్ సిటీ పరిసర ప్రాంతాల్లో అధికారులు భారీ భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశారు.

'ఓటు చోరీ'కి వాళ్లు మూల్యం చెల్లించుకుంటారు: రాహుల్



ఢిల్లీ, జనగణమన – సెంట్రల్ డెస్క్: సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సీఈసీ ఓటు చోరీకి పాల్పడ్డారనే విషయం యావత్ ప్రపంచానికి తెలుసునని, ఆయనకు అమిత్ షా, ప్రధాని మోదీ మద్దతుగా నిలిచారని ఆరోపించారు. ఇందుకు వాళ్లు తగిన మూల్యం చెల్లించుకుంటారని అన్నారు. గోవాలో రాష్ట్ర కాంగ్రెస్ నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న రాహుల్.. నేతలు, కార్యకర్తలతో కలిసి రెండు కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. అనంతరం మాట్లాడుతూ.. గతంలో మనకు ప్రపంచస్థాయి విద్యా వ్యవస్థ ఉండేదని, కానీ.. ఇప్పుడు మాత్రం నిరసనలు చేస్తున్న విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ఉపయోగిస్తున్నారని విమర్శించారు.

ఇది విద్యా వ్యవస్థ కాదు!

దేశంలో విద్యా వ్యవస్థ దారుణంగా తయారయ్యిందని కాంగ్రెస్ నేత విమర్శించారు. డబ్బు, అధికారం లేకుంటే.. లేదా.. ఇంగ్లిష్ రాకపోతే ఈ వ్యవస్థ ఏ మాత్రం ఆలోచించకుండా మిమ్మల్ని బయటకు నెట్టేస్తుందన్నారు. దీన్ని విద్యా వ్యవస్థగా పిలవలేమన్నారు. లక్షలాది మంది దేశ యువతను వ్యవస్థకు దూరంగా ఉంచేందుకు రూపొందించిన 'బహిష్కరణ వ్యవస్థ' అని విమర్శించారు. కొంత మంది విద్యార్థులతో జరిపిన సంభాషణ వీడియోను ఇన్‌స్టాలో షేర్ చేసిన రాహుల్ ఈ విధంగా స్పందించారు.

తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు



హైదరాబాద్, జనగణమన బ్యూరో: తెలంగాణ వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ సంబురాలు ఘనంగా సాగుతున్నాయి. హైదరాబాద్‌లో ట్యాంక్‌బండ్‌పై భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ట్యాంక్‌బండ్ అమరవీరుల స్మారకం నుంచి మహా బతుకమ్మ ర్యాలీ నిర్వహించారు. 700 మంది కళాకారులు, 600 మందికిపైగా మహిళలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ట్యాంక్ బండ్‌పై ఆటపాటలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, సినీనటుడు విజయ్ దేవరకొండ-రష్మిక దంపతులు పాల్గొన్నారు. ట్యాంక్‌బండ్‌పై బతుకమ్మ వేడుకల్లో ఫైర్‌వర్క్స్, లేజర్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మెదక్, ఆదిలాబాద్, జనగామ, నిజామాబాద్, వరంగల్ తదితర చోట్ల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. తీరొక్క పూలతో ఊరూవాడా పూలవనంగా మారింది. బతుకమ్మల చుట్టూ మహిళలు, యువతులు, చిన్నారులు ఆడిపాడారు.

ఒక్క ఉద్యోగం లేదు.. కోట్లాది రూపాయలు వసూలు

- టోమ్‌కామ్‌పై హరీశ్‌రావు ఆరోపణలు
- జర్మనీలో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేశారని విమర్శ
- 70 మందికి పైగా యువకుల నుంచి భారీగా వసూళ్లు
- ఒక్కొక్కరి నుంచి రూ.4.5 లక్షల వరకు వసూలు చేశారని ఆరోపణ
- బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి
- సీఐడీ విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ డిమాండ్

హైదరాబాద్, జనగణమన బ్యూరో

జర్మనీలో ఉద్యోగాలు కల్పిస్తామంటూ ప్రభుత్వ ఆధ్వర్యంలోని టోమ్‌కామ్ సంస్థ నిరుద్యోగ యువత నుంచి భారీగా డబ్బులు వసూలు చేసి, ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టోమ్‌కామ్ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాల్సింది పోయి, వారి నుంచి భారీగా వసూళ్లు చేసే వ్యవస్థగా మారిందని విమర్శించారు. జర్మనీ ఉద్యోగాల పేరుతో యువతను నమ్మించి మోసానికి పాల్పడ్డారని ఆయన సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. హరీశ్‌రావు వెల్లడించిన వివరాల ప్రకారం, రాష్ట్రంలోని సుమారు 15 జిల్లాలకు చెందిన 70 నుంచి 75 మంది నిరుద్యోగ యువకుల నుంచి టోమ్‌కామ్ ఒక్కొక్కరి వద్ద రూ.4.10 లక్షల చొప్పున వసూలు చేసింది. పరీక్షలు, బీమా, వీసా తదితర ఖర్చులు కలిపి ఒక్కో అభ్యర్థిపై దాదాపు రూ.4.5 లక్షల భారం పడిందని తెలిపారు. పేద రైతు కుటుంబాలకు చెందిన యువకులు ఉద్యోగాలపై ఆశతో అప్పులు చేయడంతోపాటు, ఇంట్లోని మహిళల బంగారాన్ని సైతం తాకట్టు పెట్టి డబ్బులు చెల్లించారని పేర్కొన్నారు. రెండేళ్లు గడిచినా ఉద్యోగాలు రాకపోవడంతో అప్పుల వడ్డీలు కట్టలేక బాధితులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

నష్టపరిహారం చెల్లించాలి

ఈ వ్యవహారంలో టోమ్‌కామ్, ఫెయిర్‌స్ట్రీట్ ఇండియా సంస్థల పాత్రపై సమగ్ర విచారణ జరపాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బాధితుల నుంచి వసూలు చేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించడంతోపాటు, రెండేళ్ల పాటు ఉద్యోగాల కోసం ఎదురుచూసిన కాలానికి, వడ్డీ భారానికి, మానసిక వేదనకు తగిన నష్టపరిహారం అందించాలని కోరారు. బాధితులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని సూచించారు.ఈ వ్యవహారంపై తక్షణమే సీఐడీ లేదా న్యాయ విచారణ జరిపి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. టోమ్‌కామ్ వసూలు చేసిన ఫీజులు, ఇప్పటివరకు కల్పించిన ఉద్యోగాల వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు

పాడిపంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలి : మంత్రి పొన్నం



హైదరాబాద్, జనగణమన బ్యూరో పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ వేడుకల్లో పాల్గొని మహిళలు, ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆడారు. పూల పండుగ సందర్భంగా మహిళలతో మమేకమై సందడి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గౌరమ్మను ప్రార్థించాలని కోరారు. సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందన్న ఆందోళనల నేపథ్యంలో వ్యవసాయానికి అవసరమైన వర్షాలు కురవాలని అమ్మవారిని వేడుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యుల క్షేమం కోసం ప్రార్థించే మహిళలు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ బాగుండాలని కోరుకోవాలని అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. రంగురంగుల పూలతో ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు ఐకమత్యంతో ఈ పండుగను జరుపుకోవడం అనందదాయకమన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.



రెండేళ్లయినా ఇంటర్వ్యూలు లేవు

డబ్బులు చెల్లించి రెండేళ్లు దాటినా బాధితుల్లో ఒక్కరికి కూడా జర్మన్ కంపెనీల నుంచి ఇంటర్వ్యూ అవకాశం రాలేదని హరీశ్‌రావు ఆరోపించారు. ఇప్పటికే జర్మన్ భాషలో బీ1 పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులను ఇప్పుడు బీ2 పరీక్ష కూడా పాసవ్వాలని చెబుతూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. తొమ్మిది మంది అభ్యర్థులు జర్మనీ వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారని టోమ్‌కామ్ ప్రచారం చేసినప్పటికీ, వారిలో ఒక్కరు కూడా వెళ్లలేదని పేర్కొన్నారు. అభ్యర్థులతో కుదుర్చుకున్న ఒప్పందంలో వివాదాలు తలెత్తితే లక్నో కోర్టును ఆశ్రయించాలనే నిబంధన పెట్టడంపైనా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. టోమ్‌కామ్ ద్వారా ఇప్పటివరకు ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారో వెల్లడించాలని సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసినా, గడువు ముగిసినప్పటికీ సమాధానం ఇవ్వలేదని ఆరోపించారు. బాధితులు రెండేళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుంటే, ఈ ఏడాది జూన్‌లో కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కొత్త టోమ్‌కామ్ బ్యాచ్‌ను ప్రారంభించి ఉద్యోగ అవకాశాలపై హామీలు ఇవ్వడం ఏమిటని హరీశ్‌రావు ప్రశ్నించారు. గతంలో ఇచ్చిన హామీల అమలుపై స్పష్టత ఇవ్వకుండా కొత్త కార్యక్రమాలు చేపట్టడం బాధితుల సమస్యలను విస్మరించడమేనని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ ఏమయ్యాయని నిలదీశారు.

నేతాజీ నగర్‌లో స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులు ప్రారంభం

ఉప్పల్, అక్టోబరు 18 జనగణమన ప్రతినిధి రామంతాపూర్ నేతాజీ నగర్‌లో స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులు ప్రారంభమయ్యాయి. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఈ పనులు చేపట్టినట్లు బీఆర్ఎస్ నాయకుడు చాంద్ పాషా తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు పనులు ప్రారంభించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. స్థానికంగా డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ఈ పనులు దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.నేతాజీ నగర్‌లో స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులు ప్రారంభించేందుకు చొరవ చూపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డికి, ఏఈ శ్వేతకు చాంద్ పాషా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు.



శ్రీ మహాశక్తి దేవాలయంలో భవానీ దీక్షలో ఉన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి రాష్ట్ర నాయకులు నిట్టు శ్రీశైలం

ఇబ్రహీంపట్నం 18జనగణమన ప్రతినిధి , కరీంనగర్ నగరంలోని చైతన్యపురి కాలనీలో ప్రసిద్ధ శ్రీ మహాశక్తి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా గత కొద్దిరోజులుగా ఆలయ ప్రాంగణంలోనే ఉంటూ భవానీ దీక్షను కొనసాగిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు శ్రీ బండి సంజయ్ కుమార్ గారిని ఆదివారం బిజెపి రాష్ట్ర నాయకులు నిట్టు శ్రీశైలం గారు మర్యాదపూర్వకంగా కలిశారు.బీజేపీ రాష్ట్ర నాయకులతో కలిసి నిట్టు శ్రీశైలం. శ్రీ మహాశక్తి ఆలయంలో కొలువై ఉన్న అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం, దీక్షా శిబిరంలో ఉన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గారిని కలిసి వారికి నవరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పలు రాజకీయ, సామాజిక అంశాలతో పాటు పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై కేంద్ర మంత్రితో నిట్టు శ్రీశైలం సుదీర్ఘంగా చర్చించారు. జిల్లా ప్రగతికి సంబంధించిన పలు విషయాలను బండి సంజయ్ గారి దృష్టికి తీసుకెళ్లగా, వారు సానుకూలంగా స్పందించారు.వారితో పాటు బిజెపి రాష్ట్ర నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.





భువనగిరిలో ఘనంగా శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు.. విజేతలకు రూ.25 వేల విలువైన బహుమతులు పంపిణీ

గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో యువతను ప్రోత్సహించే కార్యక్రమాలకు ప్రాధాన్యం

జనగణమన ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా । అక్టోబర్ 18భువనగిరి: పట్టణంలోని మీనా నగర్‌లో వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన క్రీడా పోటీలు, క్విజ్, సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన వారికి రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో రూ.25 వేల విలువైన బహుమతులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాకతీయ రీజియన్ సోషల్ మీడియా చైర్మన్ గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి పాల్గొని యువతలో ప్రతిభను వెలికితీసే, సాంస్కృతిక సంప్రదాయాలను ప్రోత్సహించే కార్యక్రమాల ప్రాధాన్యతను చాటారు.ఔషాపూర్‌లోని కేపాల్ బోన్స్ సెట్టింగ్ సెంటర్ అధినేత, కాకతీయ రీజియన్ మెంబర్‌షిప్ చైర్మన్ డాక్టర్ ఎంపల్ల బుచ్చిరెడ్డి దాతృత్వంతో ఈ బహుమతులను అందజేశారు. డాక్టర్ ఎంపల్ల బుచ్చిరెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ ఫకీర్ కొండల్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ సుధగాని సరిత, వీర శివాజీ యూత్ నాయకుడు సుధగాని రాజు చేతుల మీదుగా విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు జిల్లాల కొండల్ రెడ్డి, ఎండీ హనీఫ్ మేమన్, క్లబ్ కార్యదర్శి బద్దం శ్రీనివాస్ రెడ్డి, గుమ్ముల మల్లేశం, నల్ల సత్యనారాయణ రెడ్డి, యువజన సంఘం సభ్యులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.యువతలో క్రీడాస్ఫూర్తి, సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు సామాజిక ఐక్యతను బలోపేతం చేసేలా ఈ కార్యక్రమం నిర్వహించారు.



బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సేవలు అభినందనీయం

తొలి దశలోనే క్యాన్సర్‌ను పూర్తిగా జయించవచ్చు!
మధిరలో విజయవంతంగా ఉచిత మెగా వైద్య శిబిరం!

మధిర అక్టోబర్ 18జనగణమన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ప్రాణాంతక మహమ్మారి బారిన పడకుండా పేద, మధ్యతరగతి ప్రజలను కాపాడటమే ధ్యేయంగా హైదరాబాద్‌కు చెందిన ప్రఖ్యాత బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ అద్భుతమైన సేవలు అందిస్తోందని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత కొనియాడారు.స్థానిక ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో మధిర రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో బసవతారకం ఆసుపత్రి సౌజన్యంతో ఈ ఉచిత మెగా క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత,సీనియర్ వైద్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, క్యాంప్ ఇంచార్జ్ గూడూరు సత్యనారాయణతో కలిసి ఉచిత మెగా క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని .ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత మాట్లాడుతూ, ఆర్థిక స్థోమత లేక మెరుగైన వైద్యానికి దూరంగా ఉంటున్న గ్రామీణ, పట్టణ ప్రాంత పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను నేరుగా చేరువ చేయాలనే గొప్ప లక్ష్యంతోనే బసవతారకం ఆసుపత్రి ఈ ఉచిత శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. క్యాన్సర్‌ను తొలి దశలోనే పసిగట్టి, సకాలంలో వైద్యం అందిస్తే ఈ వ్యాధిని పూర్తిగా జయించవచ్చునని ఆమె తెలిపారు.సమాజంలో క్యాన్సర్‌పై పూర్తిస్థాయి అవగాహన కల్పించడంతో పాటు, అత్యాధునిక నిర్ధారణ పరీక్షలను సామాన్యుడి ముందుకు తీసుకురావడమే ఈ వైద్య శిబిరం ప్రధాన ఉద్దేశమని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల తగిన శ్రద్ధ వహించి ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మధిర రిక్రియేషన్ క్లబ్‌లో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరం ప్రజల నుండి వచ్చిన విశేష స్పందనతో విజయవంతంగా ముగిసింది.ఈ శిబిరంలో స్థానిక ప్రజలు పాల్గొని, నిపుణులైన వైద్యుల ఆధ్వర్యంలో ఉచితంగా పరీక్షలు చేయించుకుని, తగిన వైద్య సలహాలు పొందారు.ఈ కార్యక్రమంలో రిక్రియేషన్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు చావా రామకృష్ణ,గడ్డం శ్రీనివాసరావు,ములకలపల్లి మోహన్ రావు,తదితరులు పాల్గొన్నారు.





బాపట్ల జిల్లా వినియోగదారుల సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా పి.సి.సాయిబాబు

బాపట్ల జనగణమన ప్రతినిధి బాపట్ల జిల్లా వినియోగదారుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక రోటరీ కళ్యాణ మండపంలో శనివారం వ్యవసాయ కళాశాల విశ్రాంత అసోసియేట్ డీన్ డాక్టర్ దర్శి విష్ణు శంకర్ అధ్యక్షతన సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. బాపట్ల వినియోగదారులఈ సమావేశంలో బాపట్ల వినియోగదారుల సంక్షేమ సంఘం అనేక సందర్భాల్లో ప్రజలకు ఉపయోగపడుతూ ముందుకు వెళుతున్న విషయాన్ని జాయింట్ సెక్రెటరీ గురజాల శ్రీనివాసరావు వివరించినారు. ఈ సందర్భంగా నూతన బాధ్యులను ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా డాక్టర్ పి.సి. సాయిబాబు, ఉపాధ్యక్షుడిగా పి. నీలకంఠేశ్వరరావు, కార్యదర్శిగా మానం భద్రయ్య, సహాయ కార్యదర్శిగా గురజాల శ్రీనివాసరావు, కోశాధికారిగా బండి రామ్మూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వీరితో పాటు కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ దర్శి విష్ణు శంకర్, ఏలూరి హరిబాబు, బొమ్మనబోయిన సాంబయ్య, జూలకంటి నత్యనారాయణ రాజు, వల్లంశెట్టి వెంకటేశ్వరరావు, డి. గోపాలకృష్ణ వ్యవహరించనున్నారు. బాపట్ల జిల్లా వ్యాప్తంగా వినియోగదారుల హక్కుల పరిరక్షణకు, వారిలో మరింత చైతన్యం పెంపొందించేందుకు తమ వంతుగా విశేష కృషి చేయనున్నట్లు ఎన్నికైన నూతన కార్యవర్గం ఈ సందర్భంగా స్పష్టం చేసింది.





ఏపీ మున్సిపాలిటీల్లో రిజర్వేషన్ల ఖరారు!

14 మున్సిపాలిటీలు ఎస్సీలకు.. 36 బీసీలకు.. 27 స్థానాలు మహిళలకు కేటాయింపు

అమరావతి,18 అక్టోబర్‌జనగణమన ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, నగర పంచాయతీల చైర్‌పర్సన్ పదవులకు సంబంధించిన రిజర్వేషన్ల వివరాలను రాష్ట్ర మున్సిపల్ పరిపాలనా శాఖ షెడ్యూల్--|| ప్రకారం విడుదల చేసినట్లు పేర్కొన్న జాబితా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎస్టీ, ఎస్సీ, బీసీ, మహిళలు, అన్‌రిజర్వ్‌డ్ కేటగిరీల వారీగా స్థానాలను విభజించిన ఈ జాబితా ప్రకారం, వివిధ పట్టణాల్లో ఆయా సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించేలా కేటాయింపులు చేసినట్లు తెలుస్తోంది.జాబితాలో పేర్కొన్న వివరాల ప్రకారం, ఎస్టీ కేటగిరీకి మూడు స్థానాలు కేటాయించగా, వాటిలో గూడూరు (నెల్లూరు జిల్లా) చైర్‌పర్సన్ పదవి ఎస్టీ మహిళకు, ఆళ్లూరు, ఆత్మకూరు (కర్నూలు జిల్లా) స్థానాలు ఎస్టీ జనరల్‌కు కేటాయించినట్లు ఉంది.ఎస్సీ కేటగిరీలో మొత్తం 14 స్థానాలు ఉన్నాయి. వీటిలో చింతలపూడి, సూళ్లూరుపేట, కొండపల్లి, నిడదవోలు, ఏలేశ్వరం, గూటి, చీరాల మున్సిపాలిటీలను ఎస్సీ మహిళలకు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఉయ్యూరు, సామర్లకోట, పిఠాపురం, నూజివీడు, కుప్పం, పొదిలి, బాపట్ల స్థానాలను ఎస్సీ జనరల్ కేటగిరీలో చేర్చారు.

బీసీ కేటగిరీలో అత్యధికంగా 36 స్థానాలు ఉన్నట్లు జాబితా వెల్లడిస్తోంది. వీటిలో ఆళ్లగడ్డ, సాలూరు, ఇచ్ఛాపురం, నర్సీపట్నం, ఎర్రగుంట్ల, జంగారెడ్డిగూడెం, పాలకొండ, తుని, పాలకొల్లు, కదిరి, పుంగనూరు, రాజంపేట, గుడివాడ, రాజాం, గుంతకల్లు, గూడూరు (కర్నూలు జిల్లా), నందికొట్కూరు, ముమ్మిడివరం తదితర 18 స్థానాలను బీసీ మహిళలకు కేటాయించినట్లు ఉంది. పిడుగురాళ్ల, పుత్తూరు, బేతంచర్ల, రామచంద్రపురం, సత్తెనపల్లి, శ్రీకాళహస్తి, మదనపల్లె, తాడిపత్రి, తిరువూరు, నంద్యాల, హిందూపురం, మడకశిర, నెల్లిమర్ల, పుట్టపర్తి, పెనుకొండ, రాయచోటి, తాడిగడప, బి.కొత్తకోట తదితర స్థానాలు బీసీ జనరల్ కేటగిరీలో ఉన్నాయి.

జనరల్ మహిళల విభాగంలో 27 స్థానాలను పేర్కొన్నారు. వీటిలో కనిగిరి, కమలాపురం, కొవ్వూరు, వెంకటగిరి, బుచ్చిరెడ్డిపాలెం, యలమంచిలి, కల్యాణదుర్గం, ఆత్మకూరు (నెల్లూరు జిల్లా), నరసాపురం, పలాస-కాశీబుగ్గ, పెడన, పలమనేరు, జమ్మలమడుగు, అకివీడు, పొన్నూరు, భీమవరం, చిలకలూరిపేట, జగ్గయ్యపేట, ఆమదాలవలస, మాచర్ల, ఆదోని, నాయుడుపేట, డోన్, బొబ్బిలి, రేపల్లె, పార్వతీపురం, పులివెందుల ఉన్నాయి.అన్‌రిజర్వ్‌డ్ కేటగిరీలో తణుకు, తెనాలి, గురజాల, తాడేపల్లిగూడెం, అమలాపురం, ఎమ్మిగనూరు, కావలి, ప్రొద్దుటూరు, నందిగామ, కందుకూరు, మండపేట, దాచేపల్లి, నగరి, చీమకుర్తి, రాయదుర్గం, గిద్దలూరు, వినుకొండ, గొల్లప్రోలు, అద్దంకి, పెద్దాపురం, ధర్మవరం, బద్వేలు, దర్శి, మార్కాపురం, మైదుకూరు, నరసరావుపేట తదితర పట్టణాలను చేర్చినట్లు పేర్కొన్నారు.ఈ రిజర్వేషన్ల కేటాయింపులు ఆయా పట్టణాల్లో చైర్‌పర్సన్ పదవులను ఆశిస్తున్న అభ్యర్థుల రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. రిజర్వేషన్ కేటగిరీని బట్టి ప్రధాన రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించనున్నాయి. ముఖ్యంగా మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేటాయించిన స్థానాల్లో ఆశావహుల సంఖ్య పెరిగే అవకాశముంది.

స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా 'పీజీఆర్ఎస్' కార్యక్రమం రద్దు

జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, ఐపీఎస్



విజయనగరం, అక్టోబర్ 18జనగణమన ప్రతినిధి జిల్లాలో స్థానిక సంస్థల (మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీ సర్పంచ్) ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎలక్షన్ కోడ్) అమలులోకి వచ్చినందున, ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' (పీజీఆర్ఎస్) ను రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అక్టోబర్ 18న తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల కోడ్ అక్టోబర్ 14 నుండి డిసెంబర్ 03 వరకు అమలులో ఉంటున్నందున, ఈ గడువు ముగిసే వరకు ప్రతి సోమవారం జరిగే పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఒక ప్రకటనలో కోరారు.

జవహర్‌నగర్ పోలీసుల తక్షణ స్పందన -- పిల్లల సురక్షిత పునరేకీకరణ



జవహర్ నగర్ జనగణమన ప్రతినిధి తేదీ 18.10.2026న మధ్యాహ్నం సుమారు 13:10 గంటలకు, జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాప్రా మండలం, గబ్బిలాల్‌పేట్, ఖజ= నగర్, ప్లాట్ నం. 299 నివాసి, కూలీ పని చేసుకునే శ్రీమతి పులికంటి అనురాధ (30) (భర్త లేట్ యాదయ్య), తన ఇద్దరు మైనర్ కుమారులైన ఈశ్వర్ (15), మహేందర్ (7) కనిపించడం లేదని డయల్ 100 ద్వారా జవహర్‌నగర్ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన జవహర్‌నగర్ పోలీసు సిబ్బంది తక్షణ చర్యలు చేపట్టి, తీవ్రంగా శ్రమించి కేవలం 90 నిమిషాల్లోనే ఇద్దరు పిల్లలను సురక్షితంగా గుర్తించి వారి తల్లికి అప్పగించారు. తన పిల్లలను సురక్షితంగా గుర్తించి తిరిగి అప్పగించినందుకు జవహర్‌నగర్ పోలీసుల తక్షణ స్పందన మరియు కృషి పట్ల తల్లి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. "జవహర్‌నగర్ పోలీసులు -- మీ భద్రతే మా ప్రాధాన్యత" అని పోలీసులు ఈ సందర్భంగా తెలిపారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల, అక్టోబర్ 18, జనగణమన ప్రతినిధి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో గల 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను, రోగుల పరిస్థితి, ఆసుపత్రికి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వ్యాధుల వివరాలు తెలుసుకుని వైద్యులకు పలు సూచనలు చేశారు. వార్డులను స్వయంగా పరిశీలించి, రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యం, సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పండుగల వేళలలో కూడా ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతిరోజు వైద్యులు తప్పనిసరిగా విధులలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర వైద్య సేవల కోసం ఎమర్జెన్సీ వార్డు నిరంతరం తెరిచి ఉంచాలని, కనీసం ఒక మెడికల్ డాక్టర్ విధిగా అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

SIR ప్రక్రియపై జవహర్‌నగర్‌లో NSUI

శాంతియుత నిరసన కల్లెపల్లి శ్యామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో ఆందోళన అర్హులైన ఓటర్ల హక్కులను పరిరక్షించాలని డిమాండ్



జవహర్‌నగర్ జనగణమన ప్రతినిధి,): ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) ప్రక్రియలో జరుగుతున్న పొరపాట్లపై ఆందోళన వ్యక్తం చేస్తూ మేడ్చల్ నియోజకవర్గ చీూఖ× మాజీ ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి శ్యామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో జవహర్‌నగర్‌లో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ఇటీవలి ముసాయిదా ఓటర్ల జాబితాల నుంచి పెద్ద సంఖ్యలో అర్హులైన పౌరుల పేర్లు తొలగించబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా తమ హక్కును కోల్పోకుండా అధికారులు తక్షణమే సరిదిద్దే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు: ఈ నిరసన కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి సదానంద్, జవహర్‌నగర్ మాజీ సర్పంచ్ కరింగుల శంకర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు జమాల్ పూర్ నవీన్, కుతాడి సాయి, మారగోని వెంకటేష్ గౌడ్, బింగి సతీష్ గౌడ్, శాగంటి వెంకటేష్, బాచుపల్లి రమేష్ చారి, బూడిద వెంకటేష్, బూడిద ప్రేమ్‌కుమార్ గౌడ్, చీూఖ× రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నికిత త్రివేదిలతో పాటు అక్కినపల్లి ప్రభాకర్, అర్షద్, వినోద్, జగదీష్, రాకేష్, అంజాత్, షఫీ, శ్రీనివాస్, అనిల్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

దమ్ము ధైర్యం ఉంటే బద్వేల్ మున్సిపల్ ఎన్నికలను సజావుగా నిర్వహించండి!

బద్వేల్‌లో వైఎస్సార్‌సీపీ నాయకుల అరెస్టు.. పోరుమామిళ్లకు తరలింపు



పోరుమామిళ్ల, అక్టోబర్ 18జనగణమన ప్రతినిధి :బద్వేల్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. బద్వేల్‌లోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద భారీగా పోలీసులను మోహరించిన పోలీసులు.. నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, యువ నాయకుడు, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్యరెడ్డి, బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి సాయికృష్ణతో పాటు పలువురు నాయకులను అరెస్టు చేసి పోరుమామిళ్లకు తరలించారు. నాయకులను తరలించే సమయంలో పార్టీ శ్రేణులు అడ్డుకునేందుకు ప్రయత్నించగా, పోలీసులు వారిని చెదరగొట్టారు.బద్వేల్ మున్సిపల్ కార్యాలయంలో టీడీపీ ఇన్‌చార్జి సూర్యనారాయణరెడ్డి అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు సంబంధించిన నామినేషన్ పత్రాలను బలవంతంగా బయటకు తీసుకెళ్లి చించివేసినట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరోపించారు. నామినేషన్లు దాఖలు చేసినట్లు తమ వద్ద రసీదులు, ఆధారాలు ఉన్నాయని తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా దేవసాని ఆదిత్యరెడ్డి మాట్లాడుతూ.. బద్వేల్ మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఎదుర్కొనే ధైర్యం లేక అధికారాన్ని అడ్డం పెట్టుకొని నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్ అభ్యర్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. నామినేషన్ల దాఖలుకు చివరి రోజైన శుక్రవారం మరో 20 నామినేషన్లు వేయాల్సి ఉండగా, ముఖ్య నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి సూర్యనారాయణరెడ్డికి నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే బద్వేల్ మున్సిపల్ ఎన్నికలను ఎలాంటి అడ్డంకులు లేకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని సవాల్ విసిరారు. తమకు జరిగిన అన్యాయంపై హైకోర్టును ఆశ్రయించి న్యాయం పొందుతామని, న్యాయపోరాటం ద్వారా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని సాధించుకుంటామని స్పష్టం చేశారు.ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి మాట్లాడుతూ.. నామినేషన్ల ప్రక్రియకు టీడీపీ నాయకుల వ్యవహారశైలి వల్ల ఆటంకాలు ఏర్పడుతున్నాయని ఆరోపించారు. మరో 20 నామినేషన్లు దాఖలు చేసేందుకు పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్న సమయంలో పోలీసులు కార్యాలయానికి వచ్చి తనతో పాటు ఆదిత్యరెడ్డి, కల్లూరి రమణారెడ్డి, ఇతర నాయకులను అరెస్టు చేసి పోరుమామిళ్లకు తరలించారని తెలిపారు. నామినేషన్ల చివరి రోజున నాయకులను నిర్బంధించడం వల్ల అభ్యర్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికలు సజావుగా జరుగుతాయనే నమ్మకం ప్రస్తుత పరిస్థితుల్లో కలగడం లేదని, ఈ విషయాన్ని సంబంధిత ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు న్యాయం కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని వెల్లడించారు. ఎస్పీ, అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ స్థాయి అధికారులను సంప్రదించేందుకు ప్రయత్నించినప్పటికీ తగిన స్పందన లభించలేదని పేర్కొన్నారు.గోవిందరెడ్డి, ఆదిత్యరెడ్డి, కల్లూరి రమణారెడ్డిలను పోరుమామిళ్లకు తరలిస్తున్న సమయంలో ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో చేరుకొని అరెస్టులను వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి అభ్యర్థికి నామినేషన్ దాఖలు చేసే అవకాశం కల్పించాలని, రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. బద్వేల్ మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు డిమాండ్ చేశారు. నామినేషన్లకు అడ్డంకులు లేకుండా చూడాలని, అరెస్టులు, నిర్బంధాల ద్వారా ప్రజాస్వామ్య హక్కులకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు తమకు నచ్చిన అభ్యర్థిని ఎన్నుకునే అవకాశం కల్పించాలని, ఎన్నికల్లో ప్రజల తీర్పును గౌరవించాలని సవాల్ విసిరారు.

ముున్సిపల్ ఎన్నికలకు సంబంధించి గుడివాడ పురపాలక సంఘ పరిధిలోని 48 వార్డులకు స్టేట్ గెజిట్ ఆమోదం

గుడివాడ జనగణమన ప్రతినిధి .గుడివాడ పురపాలక సంఘ పరిధిలోని 48 వార్డులకు సంబంధించి స్టేట్ గెజిట్ ఆమోదం లభించినట్లు మున్సిపల్ కమీషనర్ శ్రీ ఎస్. మనోహర్ తెలిపారు.గుడివాడ పురపాలక సంఘ పరిధిలో విలీన గ్రామాలతో పాటు మొత్తం 48 వార్డులకు సంబంధించిన వార్డుల సరిహద్దులు (Boundaries), మ్యాప్‌లను ది కమిషనర్ &



డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్, రాయపూడి వారికి సమర్పించిన పిదప వారు ఆమోదించడం జరిగిందని తెలిపారు.అలాగే, ఈ నెల 24వ తేదీలోపు ఓటర్ల జాబితాలను సమర్పించవలసిందిగా ఆదేశాలు అందినట్లు తెలిపారు. ఆదేశాలకు అనుగుణంగా నిర్ణీత గడువులోపు ఓటర్ల జాబితాలను సిద్ధం చేసి సమర్పించేందుకు సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కూని అయిందని. మాజీ ప్రభుత్వ సలహాదారుపోతిరెడ్డి నాగార్జున రెడ్డి విమర్శించారు. .

పోరుమామిళ్ల అక్టోబర్ 18జనగణమన ప్రతినిధి ఆంధ్రప్రదేశ్లో అధికార అడ్డం పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని కూని .చేయడంజరిగింది అని. గతంలో ఎన్నడూ జరగని విధంగా



మున్సిపాలిటీ . కార్పొరేషన్ ఎలక్షన్లలో . అధికార పార్టీ కి చెందిన సభ్యులు మాత్రమే నామినేషన్లు వేయడం. ప్రతి పక్షాలకు చెందిన వారిని నామినేషన్లు వెయ్యకుండా చేయడం. పోలీసుల సమక్షంలోనే. నామినేషన్ పత్రాలను చించి వేయడం. వారిని కొట్టడం కత్తులతో పొడవడం. ఆడవారిని కూడా వదలకుండా కొట్టడం. జరుగుతున్నాను . పోలీసులు అధికారులు.ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. ఐఏఎస్. ఐపీఎస్. అధికారులు కూడా దిగజా రి అధికార పార్టీ తొత్తులుగా పనిచేస్తున్నారు. గతంలో ఐఏఎస్. ఐపీఎస్ . అధికారు కొంతవరకైనా స్వతంత్రంగా న్యాయం చేసే వాళ్ళు. ఇప్పుడు కళ్ళ ముందర దౌర్జన్యం అన్యాయం జరుగుతున్నాను. కళ్ళు లేని కబోదిల్లాగా చూస్తున్నారే తప్ప ఏమాత్రం స్పందించకపోవడం సిగ్గుచేటు. ఎలక్షన్ జరిగితే గెలవలేము అని ఇలా దౌర్జన్యం చేస్తూ ఉండటం. కూటమి ప్రభుత్వంలోని బిజెపి.కి జనసేనకు కూడా మాయని మచ్చ అని. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో మధ్యాహ్నం వరకు ప్రశాంతంగా జరగడం. మూడు గంటల సమయంలో వందల మంది అధికార పార్టీ కి చెందిన వారు ఆఫీస్ సు లోకిపోయి నామినేషన్ పత్రాలను. పోలీసుల .అధికారుల. సమక్షంలో చించి వేయడం ఎత్తుకొని పోవడం జరిగింది. ఈరోజు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి గారిని ఎమ్మెల్యే డాక్టర్ శ్రీమతిసుధ. గారిని. మున్సిపాలిటీ అభ్యర్థి సాయిని. గురు మోహన్. వైసిపి నాయకులు అందరినీ బయటికి రాకుండా గృహనిర్బంధంలో ఉంచడం. అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అధికారులు పోలీసులు అడ్డుపడడం జరిగిందని. ఇక్కడే కాకుండా. రాష్ట్రంలో అనేక చోట్ల ఇలాగే దౌర్జన్యం

తార్నాక కలాకృతి అపార్ట్‌మెంట్స్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

పూల పండుగలో మహిళల సందడి.. సంప్రదాయ పాటలు, కోలాటాలతో వెల్లివిరిసిన తెలంగాణ సంస్కృతి



జనగణమన ప్రతినిధి హైదరాబాద్ । అక్టోబర్ 18, 2026హైదరాబాద్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు హైదరాబాద్‌లోని తార్నాక కలాకృతి అపార్ట్‌మెంట్స్‌లో ఘనంగా జరిగాయి. మహిళలు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ సంప్రదాయ పాటలు, కోలాటాలు, నృత్యాలతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.

తొమ్మిది రోజుల పూల పండుగ

తెలంగాణలో ప్రత్యేక గుర్తింపు కలిగిన బతుకమ్మ పండుగను తొమ్మిది రోజుల పాటు వివిధ సంప్రదాయాలు, నైవేద్యాలు, ప్రత్యేక పూజలతో నిర్వహిస్తారు. ప్రకృతిలో లభించే రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, గౌరమ్మను పూజిస్తూ కుటుంబాల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కోసం మహిళలు ప్రార్థనలు చేస్తారు.

ప్రతి రోజు బతుకమ్మకు ప్రత్యేకత ఉండగా, తొమ్మిదో రోజు జరిగే సద్దుల బతుకమ్మ వేడుకలు పండుగకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. పూలను పూజించడం, వాటి చుట్టూ చేరి పాటలు పాడుతూ ఆడిపాడటం తెలంగాణ మహిళల ప్రత్యేక సాంస్కృతిక సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుంది.

రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలు

కలాకృతి అపార్ట్‌మెంట్స్‌లో మహిళలు వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను అలంకరించి పూజలు నిర్వహించారు. సంప్రదాయ చీరలు ధరించి, పూల బతుకమ్మల చుట్టూ చేరి భక్తిపాటలు పాడుతూ కోలాటాలు ఆడారు. మహిళల సందడి, సంప్రదాయ నృత్యాలు, సామూహిక ప్రార్థనలతో అపార్ట్‌మెంట్స్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.ఈ వేడుకల్లో అపార్ట్‌మెంట్ నివాసితులు, మహిళలు, కుటుంబ సభ్యులు, అతిథులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ వండుగ విశిష్టతను చాటిచెప్పారు.

మహిళల ఐక్యతకు, తెలంగాణ సంస్కృతికి ప్రతీక

బతుకమ్మ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాదు.. ప్రకృతిని ఆరాధించే సంప్రదాయానికి, మహిళల ఐక్యతకు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుంది. తరతరాలుగా వస్తున్న జానపద గేయాలు, పూజా విధానాలు, సాంస్కృతిక సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ వేడుకలు కీలక పాత్ర పోషిస్తున్నాయి.కలాకృతి అపార్ట్‌మెంట్స్‌లో నిర్వహించిన వేడుకలు నగర జీవనంలోనూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు సజీవంగా కొనసాగుతున్నాయని చాటిచెప్పాయి. సామూహికంగా నిర్వహించిన ఈ సంబరాలు నివాసితుల మధ్య స్నేహభావాన్ని, పరస్పర అనుబంధాన్ని మరింత పెంపొందించాయి.బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం.. పూల సౌందర్యానికి ప్రతీక.. మహిళల ఐక్యతకు వేడుక!బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో!

భువనగిరిలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

రంగురంగుల పూలతో పెద్ద బతుకమ్మను అలంకరించిన డా. ఎంపల్ల బుచ్చిరెడ్డి కుటుంబ సభ్యులు

మహిళలకు కేపాల్ బోన్ సెట్టింగ్ సెంటర్ తరఫున బతుకమ్మ శుభాకాంక్షలు

జనగణమన ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా । అక్టోబర్ 18, 2026భువనగిరి: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలను భువనగిరి పట్టణంలో డా. ఎంపల్ల బుచ్చిరెడ్డి కుటుంబ సభ్యులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా వివిధ రంగుల పూలను సేకరించి, వాటితో పెద్ద బతుకమ్మను అందంగా అలంకరించారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మ పండుగ వాతావరణాన్ని మరింత శోభాయమానంగా మార్చింది. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను కుటుంబ సభ్యులు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.ఈ సందర్భంగా కేపాల్ బోన్ సెట్టింగ్ సెంటర్ తరఫున మహిళలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పూల పండుగ ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు.కేపాల్ బోన్ సెట్టింగ్ సెంటర్ తరఫున మహిళలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు!



బస్వాపూర్‌లో చండీ హోమంలో పాల్గొన్న డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్

అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చండీ హోమంలో పాల్గొన్న కూన శ్రీనివాస్ గౌడ్

గాజులరామారంజనగణమన ప్రతినిధి । అక్టోబర్ 18: మెదక్ జిల్లా బస్వాపూర్‌లో మోహన్ రావు ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన చండీ హోమం కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డీసీసీ ఉపాధ్యక్షులు, కేకేఎం ట్రస్ట్ అధినేత కూన శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.నిర్వాహకుల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన



ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, చండీ హోమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం నిర్వాహకులు కూన శ్రీనివాస్ గౌడ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోహన్ రావు, శ్రీనివాస్‌తో పాటు పలువురు భక్తులు, నిర్వాహకులు పాల్గొన్నారు

జనగణమన
దినపత్రిక

సంపాదకీయం

హద్దులు దాటుతోన్న వివక్ష

భారతదేశ సామాజిక ముఖచిత్రంపై మిగిలిపోయిన మానని గాయం కుల వివక్ష. శతాబ్దాలుగా వేళ్లూనుకుపోయిన అంటరానితనం, సామాజిక అసమానతల నుండి విముక్తి కోసం అణగారిన వర్గాలు ఆశ్రయించిన ఒక మార్గం---మత మార్పిడి. హిందూ సామాజిక వ్యవస్థలోని వివక్షను తట్టుకోలేక, సమానత్వం దొరుకుతుందనే ఆశతో లక్షలాది మంది ఇస్లాం, క్రైస్తవం వంటి ఇతర మతాల్లోకి మారారు. అయితే, కేవలం మతం మారినంత మాత్రాన శతాబ్దాల నాటి సామాజిక వెనుకబాటుతనం, వివక్ష రాత్రికి రాత్రే తుడిచిపెట్టుకుపోతాయా? మొన్నటి సుప్రీంకోర్టు తీర్పు ఈ సుదీర్ఘ సామాజిక వివక్ష?పై చర్చను మళ్లీ తెరపైకి తెచ్చింది. ఇస్లాం మతంలోకి మారిన వెనుకబడిన సామాజిక తరగతుల వారికి రిజర్వేషన్ ప్రయోజనాలను అమలు చేయడానికి నిరాకరిస్తూ ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. 'హిందూ మతం నుండి మరో మతానికి మారిన వ్యక్తి, మత మార్పిడికి ముందు తన కులం ఆధారంగా లభించే వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ ప్రయోజనాలను ఆటోమేటిక్‌గా పొందలేరు' అంటూ రూలింగ్ ఇచ్చింది. ఇతర మతాల్లోకి మారిన వారికి షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ ప్రయోజనాలను తిరస్కరిస్తూ గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో కలిపి చూసినపుడు ఈ తీర్పు, రాజ్యాంగంలో పొందుపరిచిన సమానత్వం, సామాజిక న్యాయం వంటి సూత్రాలకు తీవ్ర విఘాతం కలిగిస్తోందని న్యాయ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.వివక్ష, అస్పృశ్యతా శృంఖలాల నుంచి విముక్తి లభిస్తుందనే ఆశతో తరతరాలుగా అనేకమంది దళిత, అణచివేతకు గురైన వర్గాల ప్రజలు ముస్లిం, క్రైస్తవ, బౌద్ధ, సిక్కు మతాలను స్వీకరించారు. అయితే, "మతం మారినంత మాత్రాన సమాజం వారిపై చూపే వివక్ష తొలగిపోతుందా?" అనే ప్రశ్న నేటికీ అపరిష్కృతంగానే నిలిచింది. దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలు అనే గుర్తింపులే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం. 'భారత్‌లో కులం అనేది మతాన్ని మించిన బలమైన సామాజిక శక్తి. ఒక వ్యక్తి క్రైస్తవంలోకి లేదా ఇస్లాంలోకి మారినంత మాత్రాన సమాజం అతని పట్ల చూపే కుల వివక్ష లేదా అస్పృశ్యతా వైఖరి రాత్రికి రాత్రే మాయమైపోదు. ఈ సామాజిక వాస్తవాలను పక్కనపెట్టి, మత ప్రాతిపదికన మాత్రమే రాజ్యాంగ రక్షణలను పరిమితం చేయడం సమంజసం కాదు' అని ప్రముఖ రాజ్యాంగ కోవిదుడు, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ మార్కండేయ కట్జూ స్పష్టం చేశారు. ప్రఖ్యాత విద్యాసంస్థల్లో సైతం వరుసగా జరుగుతున్న దళిత, గిరిజన విద్యార్థుల మరణాలు మన విద్యా వ్యవస్థలోని కుల వివక్ష రూపాలను ఎత్తిచూపుతున్నాయి. "రిజర్వ్‌డ్ సీటుతో ఐఐటీ గేట్లు దాటితే వివక్ష అంతమవుతుందని నమ్మే వారున్నారు. వాస్తవానికి అసమానత అక్కడ నుంచే మొదలవుతుంది" అని రచయిత్రి వైష్ణా రాయ్ పేర్కొంటారు. ఐఐటీ బాంబేలో, రెండవ ఏడాది చదువుతున్న దళిత విద్యార్థి సాహిల్ వాకోడే సెప్టెంబర్ 18న ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో ఈ ఏడాది ఒక్క ఐఐటీ బాంబేలోనే 3 ఆత్మహత్యలు, అన్ని ఐఐటీలలో కలిపి మొత్తం 10 ఆత్మహత్యలు నమోదయ్యాయి. ఇంగ్లీష్ మాట్లాడే నేర్పు, శరీర భాష, దుస్తుల శైలి వంటి అంశాల ఆధారంగా విద్యార్థులను అంచనా వేయడం ప్రారంభమవుతుంది. "కోటా విద్యార్థులు" అని గేలి చేసే వ్యాఖ్యలు విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. ఐఐటీ సీటు అంటే వివక్షకు ముగింపు అని నమ్మిన విద్యార్థులకు అది నిజం కాదని అర్థమవుతుంది. వాస్తవానికి, ఇటీవలి క్యాంపస్ సర్వే వెల్లడించినట్లుగా, రిజర్వ్‌డ్ కేటగిరీ విద్యార్థులలో మానసిక ఆరోగ్య సమస్యలకు కుల వివక్షే ప్రాథమిక కారణం. "ఉన్నత కులాలకు చెందిన వారు వ్యాప్తి చేసిన 'మెరిట్', 'సమర్థత' అనేవి ఒక అపోహ మాత్రమే. వేల సంవత్సరాలుగా విద్య, అవకాశాలు వారి గుత్తాధిపత్యంలో ఉండి, నేడు రిజర్వేషన్ల ద్వారా అణగారిన వర్గాలు ముందుకు వస్తుంటే తట్టుకోలేక సృష్టించిన సిద్ధాంతమిది" అని యుజిసి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ సుఖ్‌దేవ్ థోరట్ అంటారు. ఇది కేవలం ఉన్నత విద్యకే పరిమితమైన సమస్య కాదు; దీని మూలాలు పాఠశాల స్థాయిలోనే ఉన్నాయి.సామాజిక న్యాయ భావననే దెబ్బతీసే రీతిలో సుప్రీంకోర్టు నిర్ణయాలు వెలువడుతుండటం ఆందోళనకరం. మత మార్పిడి జరిగినంత మాత్రాన శతాబ్దాలుగా వస్తున్న కులపరమైన వివక్ష లేదా సామాజిక, ఆర్థిక అసమానతలు ఆటోమేటిక్‌గా తొలగిపోవు. మతపరమైన హద్దులకు అతీతంగా కుల అణచివేత కొనసాగుతూనే ఉంటుంది. మతాన్ని ప్రాతిపదికగా తీసుకుని రిజర్వేషన్లను నిరాకరించడం రాజ్యాంగం అందించిన సమానత్వ సూత్రానికి విరుద్ధం. "మతం మారితే సరిపోదు... వారి జీవనానికి మూలమైన భూ సంబంధాలు మారాలి. 'హిందూ మతాన్ని వదిలి వేరే మతంలోకి మారినంత మాత్రాన దళితులపై ఉన్న సామాజిక ముద్ర అంతం కాదు. మతం మారిన వారు పాత సామాజిక వివక్షను కొత్త మతంలోనూ ఎదుర్కోవాల్సి వస్తోంది. ఎందుకంటే భారతదేశంలో కుల వ్యవస్థ అనేది ఒక మానసిక రోగం, అది అన్ని మతాల్లోకి పాకింది' అంటారు అంబేద్కర్. కోర్టు తీర్పులు చట్టబద్ధమైన పరిధులను నిర్దేశించవచ్చు, మతాలు తమ సిద్ధాంతాలను మార్చుకోవచ్చు. కానీ, సమాజంలో కుల వివక్ష అనే అంధకారం తొలగాలంటే కావాల్సింది దేవుళ్ల మార్పు కాదు; కుల వివక్ష?కు మూలమైన ఉత్పత్తి సంబంధాలు మారాలి. కుల వ్యవస్థను బలపరిచే మనువాద సంస్కృతిని ఎదిరించాలి.

వసంతం తప్పక వస్తుంది!?

"మీరు పూలన్నింటినీ కోసేయవచ్చు, కానీ వసంత కాలం రాకుండా మాత్రం ఆపలేరు.'' పాబ్లో నెరుడా రాసిన చిరస్మరణీయమైన పంక్తులివి. మానవాళి, నాగరికతల సమున్నత లక్ష్యం కోసం సాగిపోయే ప్రజలు సామూహిక విజయం సాధించడం అనివార్యమని ప్రకటిస్తున్న అంతిమ వాక్యాలివి. మన గణతంత్ర రాజ్యాంగంలో కీలకాంశమైన ఎన్నికల ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి–ఓటు హక్కుపై జరిగిన దారుణమైన దాడిని ఎదుర్కోడానికి ప్రారంభమైన ఈ పోరాటం–సమకాలీన భారతదేశంలోనే ప్రజాస్వామ్యం కోసం సాగే అతి గొప్ప పోరాటాలలో ఒకటిగా విస్తరించింది.భారత ఎన్నికల సంఘం (ఇ.సి.ఐ) గత ఏడాది చేపట్టిన ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర పరిశీలన' (సర్) ప్రక్రియ సామూహికంగా పౌరుల ఓటు హక్కును హరించేదిగా తయారవడం, దానికి వ్యతిరేకంగా ఈ పోరాటం రావడం యాదృచ్ఛికమేమీ కాదు. పౌరులుగా వరిగణించబడాల్సిన ఎంతో మంది న్యాయమైన ఓటర్ల పేర్లను భారీ ఎత్తున తొలగించడంపై పోరాటం ప్రజాస్వామ్యం పట్ల ప్రజల నిబద్ధతను చాటి చెప్పే సువర్ణాధ్యాయమైంది.

ప్రజాస్వామ్య పోరాటం – హిందూత్వ

భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందే, అంటే బ్రిటిష్ వలస పాలనపై సాగిన స్వాతంత్ర్య పోరాట కాలంలోనే ప్రజాస్వామ్యం కోనం పోరాటం ఆరంభమైంది. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాతా, అపఖ్యాతికరమైన 1975 'ఎమర్జెన్సీ' (అత్యవసర పరిస్థితి) కాలంతో సహా, దేశ ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి నిర్విరామంగా పోరాడుతూనే ఉన్నారు. ఇక ఇప్పుడు ఒక నయా–ఫాసిస్టు పాలన నీలి నీడల్లో–మన పౌరసత్వం కొలబద్దలనే మార్చేయాలని చూస్తున్న సమయంలో అందుకు వ్యతిరేకంగా సాగుతున్న ఆ పోరాటం బహుశా వాటన్నిటిలోనూ అతి భీకరమైనది కావచ్చు.

పౌరసత్వాన్ని 'హిందుత్వ' ప్రాతిపదికన పునర్నిర్వచించాలని, బహుళ జాతి, బహుళ మత, బహుళ సాంస్కృతిక స్వభావంగల మన ప్రజాస్వామ్యాన్ని మతపరమైన గుర్తింపుతో ముడిపెట్టే ఒక మొండి సూత్రం రుద్దాలని ప్రయత్నం సాగుతున్నది. ఇలా చేయడమంటే మన ప్రజాతంత్ర, లౌకిక, సమాఖ్య గణతంత్ర వ్యవస్థ మూలాలను బూటకంగా మార్చడేయమేనన్నది సుస్పష్టం. హిందుత్వ అనే దాంతో ముడిపెట్టేయాలనడం మన 'భిన్నత్వంలో ఏకత్వ' స్వరూపాన్ని కాస్తా మార్చేసి దేశాన్ని మెజారిటీవాదపు సంకుచిత చట్రంలో బంధించే ఒక శ్మశానవాటికగా మార్చేయడానికే దారితీస్తుంది. ఆధునిక దృక్పథంతో, పురోగమన శీలమైన ప్రజాస్వామ్యాన్ని నిర్మించాలనే ఆకాంక్ష దిశగా మన ప్రజాస్వామ్య అనుభవం మారుతున్న కాలానికి అనుగుణంగా రూపుదిద్దుకోవాల్సి ఉంది.

అందుకే ఎప్పటికప్పుడు ఓటర్ల జాబితాలను నిరంతరం సవరించడమనేది మన ఎన్నికల వ్యవస్థను నడిపిస్తూ వస్తోంది. అయితే, ఈసారి 'ఎస్.ఐ.ఆర్' ప్రక్రియతో దాన్నంతటినీ తలకిందులు చేసే ప్రయత్నం జరిగింది. భారీ స్థాయిలో చొరబాట్లు జరుగుతున్నాయనే భయాన్ని సాకుగా చూపి, 'పౌరులు కాని వారిని' తొలగించి ప్రక్షాళన చేయాలనే ఒక తతంగం మొదలైంది. ఇదే ఒక మహోత్పాతంగా పరిణమించింది. 13 కోట్ల మందికి పైగా పౌరులు తమ రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. పశ్చిమ బెంగాల్‌లో 27 లక్షల మంది పౌరులకు ఓటు వేసే అవకాశం నిరాకరించబడిందంటే ఈ ప్రమాదం ఎంత తీవ్రమైందో స్పష్టం చేసింది.

జ్ఞానేశ్ కుట్ర ఛేదిస్తూ...

ఈ క్రమంలో పాల్పడిన అడ్డగోలు పద్ధతులు, అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలపై 'పీపుల్స్ డెమోక్రసీ' వరుస కథనాలు ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ వస్తున్నాయి. రాజ్యాంగం కల్పించిన అధికారాలను దుర్వినియోగ పరుస్తూ జ్ఞానేష్ కుమార్ సాగించిన కుట్రను కూడా ఈ కథనాలు ఎండగట్టాయి. ఒక్కసారిగా ఈ అడ్డగోలు వ్యవహారాలు బయటపడగానే అత్యంత తీవ్ర వ్యతిరేకత ప్రజ్వరిల్లింది, ప్రతిఘటన తారాస్థాయికి చేరింది. కేవలం ఓటు హక్కును కాపాడుకోవడానికే గాక భారతదేశ బహుళపక్ష ప్రజాస్వామ్య స్ఫూర్తిని రక్షించుకోవడానికి జరిగిన పోరాటంగా మారింది. జ్ఞానేష్ కుమార్ దారుణ పోకడలు, అధికార దుర్వినియోగం తీరులో ఒక ఏకపక్ష, చట్టవిరుద్ధ ధోరణి మాత్రమే గాక తెర వెనుక ఏవో రాజకీయ ఆదేశాల మేరకే వని చేశారని స్పష్టమవుతున్నది.

మన ప్రజాస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా జ్ఞానేష్ కుమార్ సాగించిన కుట్రను విజయవంతం చేసేందుకు భారత ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించేలా మార్పులు, చేర్పులు జరిగాయి. ఈ హానికర పరిణామాలను కప్పిపుచ్చడానికి బడా మీడియా చేసిన ప్రయత్నాలు చివరికి బట్టబయలవక తప్పలేదు. గత ఏడాదిన్నర కాలంగా ఈ 'ఎస్.ఐ.ఆర్'



ప్రక్రియ అమలులో దేశ ప్రజాస్వామ్యానికి, ప్రజల ఓటు హక్కుకు వ్యతిరేకంగా సాగిన రోజువారీ కుట్రలు పూర్తిగా బయటపడ్డాయి. మన సమాజంలోని కీలక వర్గాలన్నీ ఈ పోరాటంలో ఏకమవడం గమనించదగ్గ విషయం. ప్రస్తుతం 'జెన్ జీ' అంటున్న యువతది ఇందులో చాలా కీలక పాత్ర అయింది. ఇటీవల కాలంలోనే జెన్ జీ విద్యా రంగంలో ఉన్న అవినీతిపై తమ నమిష్ట శక్తిని చాటిచెప్పారు. రాజ్యాంగాన్ని, దానిలోని ప్రజాస్వామ్యం, ప్రాథమిక హక్కుల నూత్రాలనూ పరిరక్షించడానికి న్యాయవాద వర్గాలు జీవన్మరణ పోరాటాన్ని చేపట్టాయి. మరోవైపు బడా మీడియా దాదాపు పూర్తిగా బిజెపి–ఆర్ఎస్ఎస్ రాజకీయ నాయకత్వంతో కుమ్మక్కయిన కార్పొరేట్ దిగ్గజాల చేతుల్లోకి వెళ్లిపోయింది. అయినా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా స్వతంత్ర మీడియా, నిజాలను బయటపెట్టడంలో అద్భుతమైన పోరాట పటిమ ప్రదర్శించింది. ప్రజాస్వామ్యం కోసం జరుగుతున్న మన ప్రస్తుత పోరాటంలో ఇవి కొత్త అంశాలుగా మారాయి.

యువత ముద్రతో ఉద్యమం

యువత తమ తరానికి తగ్గట్టుగా మీమ్స్, కార్టూన్లు, సంగీతం, వ్యంగ్య నాటికలు వంటి మాధ్యమాల ద్వారా ప్రభుత్వ కథనాలను సవాలు చేశారు. 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' అద్భుతమైన పరిశోధనాత్మక పాత్రికేయం జ్ఞానేష్ కుమార్‌ను, ప్రభుత్వాన్ని బోనులో నిలబెట్టిన చివరి అస్త్రంగా పని చేసింది. ఇది పరిస్థితిని పూర్తిగా మార్చివేసింది. అబద్ధపు కథనాలతో ఈ నిరసనలను అడ్డుకోవడం అటుంచి, కనీసం సవాలు చేయడం కూడా సాధ్యం కాని పరిస్థితి ఏర్పడింది. భారీ సన్నాహాలతో అక్టోబరు10న జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసన ప్రదర్శనపై కేంద్ర ప్రభుత్వం భద్రతాదళాలనే గూండాలుగా ప్రయోగించి ఎన్నడూ ఎరగనంత అమానుషకాండకు పాల్పడింది. నిరసనకారుల గొంతు నొక్కేందుకు, ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ సంస్థలకు చెందిన వారిని మఫ్టీలోని భద్రతా దళాలతో కలిపి ఇంత పెద్ద ఎత్తున రంగంలోకి దించడం బహుశా ఇదే మొదటిసారి కావచ్చు. ఈసారి అధికార యంత్రాంగం అమానుష లక్షణాలలో ఒకటి మహిళా నిరసనకారులు, పాత్రికేయుల పట్ల ప్రదర్శించిన వికృత వైఖరి.


మెట్రో రాకపోకలనూ దూర ప్రాంతాలకు వెళ్లే రైళ్లను నిలిపివేయడం, సరిహద్దుల్లో తనిఖీలు చేపట్టడం, నిరసనలో పాల్గొనే వారిని ఇళ్లకే వెళ్లి పోలీసులు హెచ్చరించడం వంటివన్నీ జరిగాయి. శాంతియుత నిరసన హక్కు, అలాగే, రాజ్యాంగంలోని 19వ అధికరణం లోని వాక్, సభా స్వాతంత్ర్యం స్ఫూర్తి పట్ల ప్రస్తుత పాలక వర్గానికి ఏ మాత్రం నమ్మకమే లేదని స్పష్టమవుతున్నది.

అయితే ఇవన్నీ ఎన్ని చేసినా 'ఇండియా' వేదిక ఆధ్వర్యంలో ప్రజలు జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలని, 'ఎస్.ఐ.ఆర్' ప్రక్రియను నిలిపివేయాలని కోరుతూ మరో పిటిషన్ దాఖలు చేసేందుకు సుప్రీంకోర్టుకు భారీగా తరలిరావడంతో ప్రభుత్వ అణచివేత చర్యలన్నీ విఫలమయ్యాయి. ఢిల్లీ పోలీసులు, వివిధ సంస్థల నుంచి రప్పించిన సుమారు 40,000 మంది భద్రతా సిబ్బంది వున్నా ఆందోళనకారులను అడ్డుకోవడానికి సాహసించని తొలి సందర్భం ఇదే కావచ్చు. రాబోయే మార్పులకు సంకేతాలు ఇప్పటికే కనిపిస్తున్నాయి. మరోవైపు, 'ఎస్.ఐ.ఆర్' ప్రక్రియలోని లోపాలు అత్యంత స్పష్టంగా బయటపడిన పశ్చిమ బెంగాల్‌లో, గత దశల్లో నమోదు కాని ఓటర్లను చేర్చుకోవడానికి ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. అయినప్పటికీ, ప్రభుత్వం ఇంకా పూర్తిగా వెనక్కి తగ్గినట్టు కనిపించదు. నిరసనలకు ఉద్దేశించిన 'జంతర్ మంతర్' అనుమతి కూడా నిరాకరిస్తోంది.

ఫలం పైపై మార్పులే నరిపోవు. 'ఎస్.ఐ.ఆర్' ప్రక్రియను పూర్తిగా నిలిపివేయాలి,

యూత్ పెట్టే పరీక్షలో మోదీ పాసవుతారా?

హార్దిక్ పటేల్ ఎవరికైనా గుర్తున్నాడా? ఒక దశాబ్దం క్రితం వార్తా పత్రికల ఫ్రంట్ పేజీలలోను, టెలివిజన్ ప్రైమ్--టైమ్ ప్రసారాలలోనూ అతడికి చాలా ప్రాధాన్యం లభించింది. 2015లో గుజరాత్‌లో పాటీదార్ సామాజికుల ఆందోళనకు పటేల్ నాయకత్వం వహించినప్పుడు అతడి వయసు 22 సంవత్సరాలే. హార్దిక్ ర్యాలీలు ఆ రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని కుదిపివేశాయి. దానికి గడ్డు పరిస్థితులను సృష్టించాయి. అవి చివరకు 2016లో ముఖ్యమంత్రి ఆనందిబెన్ పటేల్ నిష్క్రమణకు దారితీశాయి. నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీని సవాల్ చేసిన ఆ యువకుడు ఇప్పుడు మరో బీజేపీ ఎమ్మెల్యే! తిరుగుబాటు నుంచి పాలకపక్షం శ్రేణుల్లోకి హార్దిక్ ప్రస్థానం 'గుజరాత్ మోడల్ ఆఫ్ మేనేజింగ్ డిసెంట్' (భిన్నాభిప్రాయాలు, నిరసనలను అణచివేయడంలో గుజరాత్ విధానం)ను విశదం చేస్తుంది. ఒక ఉద్యమాన్ని రాజ్యాధికారంతో అణచివేసేందుకు మీరు ప్రయత్నించవచ్చు లేదా ఆ ఉద్యమ ప్రధాన నాయకులను అధికార రాజకీయ వ్యవస్థలో భాగస్వాములుగా చేసుకోవచ్చు. నిరసనకారుడు ఒక భాగస్వామిగా మారవచ్చు, ఆందోళనకారుడు అన్మదీయుడు కాగలడు. అయితే ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ఇప్పుడు ఎదుర్కోవలసిన ప్రశ్న--బలవంతపెట్టడం లేదా కలుపుకుపోవడం, లేక ఆ రెండు పద్ధతుల కలగలుపుతో గుజరాత్‌ను పాలించిన రీతిలో విశాల భారత్‌ను పరిపాలించడం సాధ్యమేనా? ఢిల్లీలో ఇటీవల కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆందోళనకారులపై దమనకాండ ఆ సవాల్‌కు ఒక దృష్టాంతంగా నిలుస్తుంది. భారత ఎన్నికల సంఘం ప్రధానాధికారి (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా తలపెట్టిన నిరసనలను భగ్నం చేసేందుకు ఢిల్లీ పోలీసులు ముందస్తుగా సీజేపీ నిరసనకారులను నిర్బంధంలోకి తీసుకున్నారు. ప్రజలు నిరసన ప్రదేశానికి చేరకుండా అవరోధాలు కల్పించారు. వందలాది యువజనులను అదుపులోకి తీసుకుని తాత్కాలిక డిటెన్షన్ సెంటర్లకు తరలించారు. ఈ పరిణామాలను కవర్ చేస్తున్న జర్నలిస్టులు కూడా పోలీసు ప్రతాపాలకు గురయ్యారు. సాధారణంగా ద్వైధీభావంతో వ్యవహరించే సుప్రీంకోర్టు సైతం నిరసన తెలిపే స్వేచ్ఛ ఒక ప్రాథమిక హక్కు అని మరోసారి నొక్కి చెప్పిందంటే పోలీసులు వ్యవహరించిన తీరు ఎంత అప్రజాస్వామికంగా ఉన్నదో అర్థమవుతుంది.ప్రతిపక్షాల మరో అరాచక ఆందోళనను తాము ఎదుర్కొంటున్నట్టు మోదీ సర్కార్ విశ్వసించి ఉండవచ్చు. వివక్షాల నిరసనను పోలీసులతో అదుపుచేయవచ్చని, రాజకీయ దురుద్దేశాలతో ఆ నిరసనకు పూనుకున్నాయని కొట్టివేయవచ్చని కూడా



పాలకులు భావించి ఉండవచ్చు. నిరసనల నిర్వాహకులను అరెస్ట్ చేయడం ద్వారా వాటి ప్రభావాన్ని నివారించవచ్చని వారు అనుకుని ఉండవచ్చు. అయితే ఆ అంచనా పూర్తిగా ప్రమాదకరమైన తప్పుడు ఆలోచనే. ఢిల్లీ వరిణామాలు ఈ విషయాన్నే ధ్రువపరుస్తున్నాయి.ఇది సీఏఏ (పౌరసత్వ చట్ట సవరణ) వ్యతిరేక ఆందోళన కాదు. ఆ సందర్భంలో నిరసనకారులను జాతి వ్యతిరేకులు అని అధికార వర్గాలు నిత్యం నిందించాయి. వారిలో ఒకరైన ఉమర్ ఖలీద్ 2020 నుంచి జైలులో ఉన్నాడు. ఇది మూడు కొత్త వ్యవసాయ చట్టాలపై ప్రజ్వరిల్లిన రైతుల ఉద్యమం కూడా కాదు. ఉద్యమించిన రైతులను ప్రభుత్వం తొలుత ప్రతిఘటించింది. వారిలో కొందరు ఖలిస్థానీలు అని కూడా ఆరోపించింది. అంతిమంగా నవంబర్ 2021లో ఆ మూడు చట్టాలను ఉపసంహరించుకోవడం మోదీ సర్కార్‌కు అనివార్యవయింది. ఈ ఉదంతాలు అన్నీ ప్రజా ఉద్యమాలను ఎదుర్కోవడంలో ప్రభుత్వ సంసిద్ధతను తెలియజేశాయి. ప్రస్తుత ఉద్యమం విసురుతున్న సవాల్ స్వభావాన్ని ప్రభుత్వం అర్థం చేసుకున్నదా లేదా అన్నది ఈ నాటి ఒక ముఖ్యమైన ప్రశ్న. ఎందుకంటే ఇది కాంగ్రెస్, రాహుల్‌గాంధీ లేదా కొన్ని ప్రాంతీయ రాజకీయ పక్షాలతో వ్యవహరించడమంత తేలికైన విషయం కాదు, బీజేపీకి ఒక శక్తిమంతమైన ఎన్నికల యంత్రాంగం ఉన్నది. గత పదేళ్లుగా ఆ పార్టీ జాతీయ, రాష్ట్ర స్థాయి ఎన్నికలలో అప్రతిహతంగా గెలుస్తూ వస్తోంది. ఎన్నికలు వచ్చినప్పుడు సీఈసీగా జ్ఞానేశ్ కుమార్ ఉన్నా, లేకపోయినా తమ ప్రత్యర్థులతో సమర్థంగా పోటీ పడేందుకు అవసరమైన సమస్త వనరులు తమకు ఉన్నాయనే ధీమా బీజేపీ నాయకులకు ఉన్నది.

అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

తవిడబోయిన గిరిబాబు



ఉప్పల్, అక్టోబర్ 18 (జనగణమన ప్రతినిధి,)దసరా నవరాత్రుల సందర్భంగా రామంతాపూర్ ఇందిరానగర్‌లో త్రినేత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్నికంటెస్టెడ్ కార్పొరేటర్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తవిడబోయిన గిరిబాబుదర్శించుకుని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దిటిమల్లయ్య, రామంతాపూర్ గంగమ్మ గుడి అధ్యక్షుడు పూస సత్తయ్య, నిర్వాహకులు ఏర్వ భాస్కర్, కార్తీక్ రెడ్డి, శివకుమార్‌తో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఎండీని కలిసిన ఎంప్లాయిస్ యూనియన్ మధిర డిపో కమిటీ



మధిర అక్టోబర్ 18జనగణమన ప్రతినిధి, టి జి ఎస్ ఆర్ టి సిగుర్తింపు సంఘ ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్ ఘన విజయం సాధించిన సందర్భంగాలి, హైదరాబాద్‌లోని లేబర్ కమిషనర్ కార్యాలయం నుంచి అధికారిక గెలుపు ధృవీకరణ పత్రాన్ని స్వీకరించిన అనంతరం, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటి నాయకులుఎంప్లాయిస్ యూనియన్ లిప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఈదురు వెంకన్నరాష్ట్ర అధ్యక్షులు ఎస్. బాబులి లిడిప్యూటీ జనరల్ సెక్రటరీ పాటి అప్పారావులి తో కలిసి మధిర డిపో కమిటీ ప్రతినిధులు ఆర్టీసీ వి సి ఎండి వై నాగిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.గుర్తింపు సంఘ ఎన్నికల్లో కార్మికులు ఎంప్లాయిస్ యూనియన్‌పై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, కార్మికుల హక్కుల పరిరక్షణ, ఆర్టీసీ ప్రభుత్వం విలీనం, ఉద్యోగ భద్రత, పెండింగ్ సమస్యల పరిష్కారం, ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని యూనియన్ నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఈ యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరుణకుమారి,లిమధిర డిపో కార్యదర్శి షేక్ నాగుల్ మీరాలి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో అన్నదానం



మధిర అక్టోబర్ 18 జనగణమన ప్రతినిధి, భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం దాతల సహకారంతో అన్నదానం నిర్వహించబడును పలువురు దాతలు సహకారంతో ఏర్పాటు చేశారు దాతలు ఈ అన్నదానకార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో చీకటి నాగేశ్వరరావు, కోన లక్ష్మిమోహన్రావు, కపిలవాయి జగన్మోహన్రావు, దూబుకుంట్ల వెంకటేశ్వరరావు, కుంట్ల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ బ్యాంక్ కాలనీలో ఘనంగా దసరా నవరాత్రి ఉత్సవాలు

ఉప్పల్, అక్టోబర్ 18 జనగణమన ప్రతినిధి ఉప్పల్ బ్యాంక్ కాలనీలోని శ్రీ కనకదుర్గ మందిరంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దసరా నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా 8వ రోజున శ్రీ దుర్గా భవానీ దేవి అలంకారంలో శ్రీ కనకదుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎస్. వినోద్ కుమార్, ఉపాధ్యక్షుడు జె. రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి టి. సందీప్ భూషణ్, కోశాధికారి టి. మనోజ్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి శేఖర్ మోర్, సభ్యులు వి. వెంకటేశ్వర్లు, కె. విజయ్ కుమార్, ఇ. రాజమణి, ఎన్. శ్రీనివాస్, వాలంటీర్లు జి. ప్రదీప్ కుమార్, శ్రీలత, జ్యోతి, సుజాత, పార్వతి, జ్యోతిర్మయి, కిరణ్మయి, సునీత తదితరులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దామోదర్ రాజనర్సింహా

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక..
ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు వెల్లివిరియాలి



జనగణమన ప్రతినిధి । హైదరాబాద్ । అక్టోబర్ 18, 2026హైదరాబాద్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.సద్దుల బతుకమ్మ పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సిరిసంపదలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.తెలంగాణ ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ పండుగ రాష్ట్ర ప్రజల జీవితాల్లో విశిష్టమైన స్థానం కలిగి ఉందని పేర్కొన్నారు. పూలతో బతుకమ్మలను అలంకరించి, సంప్రదాయ పాటలు, ఆటలతో మహిళలు, కుటుంబాలు, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు.తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకలకు ముగింపుగా జరుపుకునే సద్దుల బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ పండుగ ప్రజలందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆరోగ్యంతో, అభివృద్ధితో ముందుకు సాగాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆకాంక్షించారు.

ఉప్పల్ బొడ్రాయి మహోత్సవాలకు హాజరుకావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఉప్పల్, అక్టోబర్ 18 (జనగణమన ప్రతినిధి ఉప్పల్లో శ్రీ బొడ్రాయి (నాభిశిల) పుష్కర మహా కుంభాభిషేక మహోత్సవాలను పురస్కరించుకొని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సైనిక్‌పురిలోని ఆయన నివాసంలో గ్రామ ప్రజలు, కాలనీవాసులు, శ్రీ బొడ్రాయి కమిటీ సభ్యులు కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసి, కార్యక్రమానికి విచ్చేసి స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.ఈ నెల 23వ తేదీ శుక్రవారం నుంచి 25వ తేదీ ఆదివారం వరకు మూడు రోజులపాటు త్రయాహ్నిక దీక్షతో ప్రత్యేక పూజలు, శ్రీ బొడ్రాయి మహా కుంభాభిషేక మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. గ్రామ సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచే ఈ మహోత్సవాలను భక్తుల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు, గ్రామ ప్రజలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి.

గ్రామ పంచాయతీ కార్మికులకు రూ.30,000 కనీస వేతనం ఇవ్వాలి
సీఐటీయూ మండల కన్వీనర్ జగన్ పోల్కంపల్లి

ఇబ్రహీంపట్నం 18 జనగణమన ప్రతినిధి గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 26న నిర్వహించనున్న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ ఇబ్రహీంపట్నం మండల కన్వీనర్ జగన్ పోల్కంవల్లి పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని దండుమైలారం, నెర్రపల్లి, ముకునూరు గ్రామాల్లో ఛలో హైదరాబాద్ పోస్టర్లను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా జగన్ పోల్కంవల్లి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి కీలక విధులను నిర్వహిస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా, మల్టీ పర్పస్ విధానం పేరుతో అదనపు పనిభారాన్ని మోపడం అన్యాయమని విమర్శించారు.మల్టీ పర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికులకు నెలకు రూ.30,000 కనీస వేతనం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు డీఏ వర్తింపజేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అదేవిధంగా కార్మికులకు అవసరమైన పనిముట్లు, రక్షణ పరికరాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏళ్ల తరబడి గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని అన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.అక్టోబర్ 26న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఛలో కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం మండలంలోని అన్ని గ్రామాల గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



కనకదుర్గాదేవి అలంకారంలో అమ్మవారి దర్శనం.. భక్తిశ్రద్ధలతో అన్నదానం

మధిర, అక్టోబర్ 18: జనగణమన ప్రతినిధి, మధిర పట్టణంలోని లడక్ బజారులో దేశభక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిభావంతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారు కనకదుర్గాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక అలంకరణలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడి, ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు అన్నం అందించడం ద్వారా సేవాభావాన్ని చాటిన నిర్వాహకుల కార్యక్రమాన్ని పలువురు అభినందించారు. భక్తి, సేవ సమ్మిళితంగా సాగిన ఈ కార్యక్రమం ఉత్సవాలకు మరింత శోభను తీసుకొచ్చింది.అమ్మవారికి ఆదివారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేదరమెట్ల నవీన్ కుమార్, ఆయన కుమార్తె లాస్యతో పాటు చెరుపల్లి శ్రీనివాసరావు--లక్ష్మి, చెరుపల్లి శ్రీహరి--దుర్గారాణి, చెరుపల్లి శ్రీధర్--నాగలక్ష్మి దంపతులు పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. భక్తిశ్రద్ధలతో సాగిన పూజలు, అన్నదానం కార్యక్రమంతో లడక్ బజారులో పండుగ వాతావరణం నెలకొంది.



క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ క్యాంపును ప్రారంభించిన చైర్ పర్సన్ సామినేని సుజాత



మధిర రూరల్ అక్టోబర్ 18 జనగణమన ప్రతినిధి, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ సెంటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో మధిర రిక్రియేషన్ క్లబ్ వారు క్లబ్ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ క్యాంపును మధిర మున్సిపాలిటీ చైర్ పర్సన్ సామినేని సుజాత ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో క్యాంపు ఇన్చార్జి గూడూరు సత్యనారాయణ, ప్రముఖ వైద్యులు వాసిరెడ్డి రామనాథం, నిర్వాహకులు, క్లబ్ అధ్యక్షులు చావా రామకృష్ణ, ములకలపల్లి మోహన్ రావు, రాయపాటి శ్యాంసుందర్, సామినేని రామనాథం, తేళ్ల కొండలరావు, కొంకా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రంగా హనుమంతరావు సన్మానించిన దేశభక్తి యువజన సంఘం



మధిర అక్టోబర్ 18 జనగణమన ప్రతినిధి, మధిర లడక బజార్ దేశభక్తి యువజన సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్న రాత్రులు సందర్భంగా ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమంలో ఈరోజు మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ రంగా హనుమంతరావు ఘనంగా సన్మానించారు.

కోమటిడి శ్రీనివాసరావు సన్మానించిన దేశభక్తి యువజన సంఘం



మధిర అక్టోబర్ 18 జనగణమన ప్రతినిధి, మధిర లడక బజార్ దేశభక్తి యువజన సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్న రాత్రులు సందర్భంగా ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమంలో ఆదివారం నాడు మధిరమాజీ శివాలయం చైర్మన్ ఈవినింగ్ వాకర్స్ అధ్యక్షుడు కోమటిడి శ్రీనివాసరావు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ కోమటిడ్డి శ్రీనివాసరావుఘనంగా సన్మానించారు.

రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలు



మధిర రూరల్ అక్టోబర్ 18 జనగణమన ప్రతినిధి ముస్సిపాలిటీ పరిధిలో శాంతి థియేటర్, ఎంఆర్ఎఫ్ టైర్స్ సమీపంలో డివైడర్ను ఢీకొట్టిన స్కూటీ. మంచినీళ్ల క్యాన్ తీసుకొని వెళ్తున్న యువకుడు. అదుపుతప్పి డివైడర్ను బలంగా ఢీకొట్టడంతో తలకు బలమైన గాయాలు. అవస్మారక స్థితిలో క్షతగాత్రుడు. 108కి సమాచారం అందించడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న అంబులెన్స్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలింపు. క్షతగాత్రుడు జిలుగుమాడు గ్రామానికి చెందిన గుండె రణదీప్ (20) గా గుర్తింపు. ఇతను రైల్వే ఉద్యోగిగా పనిచేస్తున్న కిషోర్ కుమార్ కుమారునిగా సమాచారం.



బతుకమ్మకు అవమానం!

సంప్రదాయ వేడుకలా.. రికార్డింగ్ డాన్స్‌లా


- ఇంజినీరింగ్ కళాశాలలో బతుకమ్మ పేరిట దాండియా నిర్వహణ
- సెలబ్రిటీలతో హంగామా.. ఆడాళ్లతో కలిసి కుప్పిగంతులు
- అసహ్యకరమైన వస్త్రధారణ, డీజే పాటలకు వికారపు స్టెప్పులపై విమర్శలు
- ఎంఆర్‌యూలో మల్లారెడ్డి, ఆయన కోడలు, హీరోయిన్ శ్రీలీల డ్యాన్స్‌పై సోషల్ మీడియాలో చర్చ
- ఎంవీఎస్ఆర్ కళాశాలలో విషాదం.. లైటింగ్ క్రేన్ కూలి విద్యార్థుల మృతి
- ప్రచార పోటీలోపడి గాడి తప్పుతున్న విద్యా విలువలు
- సంప్రదాయ వేడుకలను భ్రష్టు పట్టిస్తున్న నిర్వాహకులు
- తెలంగాణ మహిళా లోకానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్
- లేదంటే కళాశాలను ముట్టడిస్తామని విద్యార్థి సంఘాల హెచ్చరికలు

ఎంవీఎస్ఆర్‌లో విషాదం.. భద్రతపై ప్రశ్నలు

మరోవైపు, రంగారెడ్డి జిల్లా నాదర్‌గుల్‌లోని ఎంవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన దాండియా వేడుకల్లో చోటుచేసుకున్న ప్రమాదం తీవ్ర ఆందోళనకు కారణమైంది. కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన లైటింగ్ క్రేన్ కూలిపడటంతో పలువురు విద్యార్థులు గాయపడగా, ఇద్దరు విద్యార్థులు మృతి చెందినట్లు అందిన సమాచారం విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం నేపథ్యంలో భారీ ఈవెంట్ల నిర్వహణలో భద్రతా ప్రమాణాలు ఎంతవరకు పాటిస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వేలాది మంది విద్యార్థులు పాల్గొనే కార్యక్రమాల్లో వేదికలు, లైటింగ్ టవర్లు, క్రేన్లు, విద్యుత్ కనెక్షన్లు, అత్యవసర మార్గాల విషయంలో ముందస్తు తనిఖీలు తప్పనిసరిగా ఉండాలి. తాత్కాలిక నిర్మాణాల సామర్థ్యాన్ని నిపుణులతో పరిశీలించడం, జనసమ్మర్థాన్ని నియంత్రించడం, అత్యవసర వైద్య సదుపాయాలు కల్పించడం వంటి చర్యలు తీసుకోవాలి. వినోదం కోసం నిర్వహించే కార్యక్రమాలు విద్యార్థుల ప్రాణాలకే ముప్పుగా మారితే దాని బాధ్యత ఎవరిదనే ప్రశ్నకు యాజమాన్యాలు సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

విద్యాబుద్ధులు నేర్పించి విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ఇంజినీరింగ్ కళాశాలలు ప్రచార ఆర్భాటాలకు, సెలబ్రిటీల సందడికి, సోషల్ మీడియా హంగామాకు వేదికలుగా మారుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగతో పాటు దాండియా వేడుకలను నిర్వహించడం స్వాగతించదగిన పరిణామమే అయినా.. ఆ వేడుకల పేరుతో సాగుతున్న హడావుడి, వస్త్రధారణ, డీజే పాటలకు చేసే నృత్యాలపై చర్చ మొదలైంది. విద్యార్థుల్లో సాంస్కృతిక చైతన్యం పెంపొందించాల్సిన కార్యక్రమాలు ప్రచార పోటీకి వేదికలుగా మారుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. హైదరాబాద్‌లోని ఎంఆర్‌యూలో నిర్వహించిన బతుకమ్మ, దాండియా వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మల్లారెడ్డి, ఆయన కోడలు ప్రీతి రెడ్డి, హీరోయిన్ శ్రీలీల ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో కలిసి సందడి చేశారు. రంగురంగుల అలంకరణలు, సంగీతం, నృత్యాలతో కళాశాల ప్రాంగణం ఉత్సాహభరితంగా మారింది. అయితే ఈ వేడుకలకు సంబంధించిన దృశ్యాలు బయటకు రావడంతో కొందరు నెటిజన్లు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. వస్త్రధారణ, డీజే పాటలకు వేసిన స్టెప్పులపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సామాజిక మాధ్యమాల్లో చర్చకు తెరలేపారు. బతుకమ్మ అనేది తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతితో ముడిపడిన జీవన సంస్కృతికి ప్రతీక. పూలను పేర్చి, పాటలు పాడుతూ, సంప్రదాయ నృత్యాలతో జరుపుకునే ఈ పండుగకు ప్రత్యేకమైన చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యం ఉంది. ఇలాంటి పండుగలను విద్యా సంస్థల్లో నిర్వహించడం ద్వారా యువతకు మన సంప్రదాయాలను పరిచయం చేయవచ్చు. అయితే వేడుకల నిర్వహణలో పండుగ అసలు ఉద్దేశం మరుగునపడకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

-హైదరాబాద్, జనగణమన బ్యూరో



తల్లిదండ్రుల్లో ఆందోళన

లక్షల రూపాయల ఫీజులు చెల్లించి పిల్లలను కళాశాలలకు పంపిస్తున్న తల్లిదండ్రులు వారి చదువు, భవిష్యత్తు, భద్రతపై ఎన్నో ఆశలు పెట్టుకుంటారు. అలాంటిది తరచూ భారీ ఈవెంట్లు, మ్యూజిక్ నైట్లు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం, వాటిలో భద్రతా లోపాలు బయటపడటం ఆందోళన కలిగిస్తోంది. కల్చరల్ ప్రోగ్రాముల పేరుతో విద్యార్థుల సమయం వృథా అవుతోందని కొందరు తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. అయితే అన్ని సాంస్కృతిక కార్యక్రమాలనూ తప్పుబట్టడం కాకుండా, వాటిని విద్యార్థులకు ఉపయోగపడేలా, క్రమశిక్షణతో, భద్రతకు ప్రాధాన్యమిస్తూ నిర్వహించాల్సిన అవసరం ఉంది. క్యాంపస్‌లలో అనుచిత ప్రవర్తన, మద్యం లేదా ఇతర నిషేధిత పదార్థాల వినియోగం వంటి ఆరోపణలు ఎదురైన సందర్భాల్లో వాటిని ఆధారాలతో విచారించి తగిన చర్యలు తీసుకోవాలి. నిర్ధారణ కాని ఆరోపణల ఆధారంగా మొత్తం విద్యా సంస్థలను లేదా విద్యార్థులను తప్పుబట్టడం సరికాదు. అదే సమయంలో విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.

సంప్రదాయం మాటున ప్రచార పర్వం

ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల మధ్య పెరుగుతున్న పోటీ ఇప్పుడు విద్యాబోధనకే పరిమితం కావడం లేదు. భారీ సాంస్కృతిక కార్యక్రమాలు, సినిమా తారల సందర్శనలు, మ్యూజిక్ ఈవెంట్లు, ప్రత్యేక అలంకరణలతో విద్యార్థులను ఆకర్షించేందుకు యాజమాన్యాలు ప్రయత్నిస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి. సెలబ్రిటీలు పాల్గొనే కార్యక్రమాల వీడియోలు, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారంలోకి వస్తుండటంతో కళాశాలలకు అదనపు గుర్తింపు లభిస్తోంది. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ వీడియోలు, వ్యూస్ ద్వారా తమ సంస్థల బ్రాండింగ్ పెంచుకోవాలనే ధోరణి కూడా పెరుగుతోందని విద్యావర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అయితే విద్యాసంస్థల ప్రతిష్ఠను నిర్ణయించాల్సింది విద్యా ప్రమాణాలు, అధ్యాపకుల నాణ్యత, పరిశోధన, క్రమశిక్షణ, విద్యార్థుల ఉపాధి అవకాశాలు కావాలి. భారీ ఈవెంట్లు, సెలబ్రిటీల సందడి మాత్రమే కళాశాలల నాణ్యతకు కొలమానం కాదనే విషయాన్ని యాజమాన్యాలు గుర్తించాల్సి ఉంది. విద్యార్థులకు వినోదం అవసరమే అయినా, అది చదువుకు ఆటంకం కలిగించకుండా, భద్రతకు ముప్పు వాటిల్లకుండా ఉండాలనే సూచనలు వస్తున్నాయి.

పిల్లల్లో హైపర్‌యాక్టివిటీ తగ్గించడంలో గుర్రపు స్వారీ ఎంతో మేలు..

అధ్యయనంలో వెల్లడి..

అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కొలరాడో అన్‌షుట్జ్ మెడికల్ క్యాంపస్ పరిశోధకులు నిర్వహించిన తాజా అధ్యయనంలో ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యాయి. ఆటిజంతోపాటు ఇతర మానసిక ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లల్లో గుర్రపు స్వారీ, గుర్రాలకు సంబంధించిన ప్రత్యేక కార్యకలాపాలు హైపర్‌యాక్టివిటీని తగ్గించడంలో, భావోద్వేగాలను నియంత్రించడంలో, సామాజిక నైపుణ్యాలను మెరుగుపరచడంలో సహాయపడతాయని పరిశోధకులు గుర్తించారు. కొంతమంది ఆటిజం పిల్లల్లో అధిక చురుకుదనం, చిరాకు, భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడం వంటి అంశాలు నవాలుగా మారుతుంటాయి. సాధారణ చికిత్సలు అందరికీ ఒకే విధంగా పనిచేయకపోవడంతో, ప్రత్యామ్నాయ సహాయక విధానాలపై పరిశోధకులు దృష్టి సారిస్తున్నారు. అమెరికా నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ మద్దతుతో నిర్వహించిన ఈ అధ్యయనం పీడియాట్రిక్స్ వైద్య జర్నల్‌లో ప్రచురితమైంది.

గుర్రపు స్వారీ చేసిన పిల్లలకు ప్రయోజనం..

యూనివర్సిటీ ఆఫ్ కొలరాడో అన్‌షుట్జ్ మెడికల్ క్యాంపస్ పరిశోధకులు చేపట్టిన ఈ పరిశోధనలో, చికిత్సలో భాగంగా గుర్రపు స్వారీ చేసిన ఆటిజం పిల్లల్లో హైపర్‌యాక్టివిటీ గణనీయంగా మెరుగుపడినట్లు వెల్లడైంది. అలాగే గుర్రపు స్వారీ చేయకపోయినా, గుర్రాలతో నేరుగా సంబంధం లేకపోయినా, గుర్రాలకు సంబంధించిన కార్యకలాపాల్లో పాల్గొన్న పిల్లల్లోనూ కొన్ని సానుకూల మార్పులు కనిపించాయి. ఆటిజంతోపాటు మరో మానసిక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న పిల్లలను పరిశోధకులు అధ్యయనం చేశారు. ఇందుకోసం పిల్లలను మూడు బృందాలుగా విభజించారు. మొదటి బృందంలోని పిల్లలకు చికిత్సలో భాగంగా గుర్రపు స్వారీ చేయించారు. రెండో బృందంలోని పిల్లలను గుర్రాల శిక్షణ కేంద్రానికి తీసుకెళ్లి, గుర్రాలకు సంబంధించిన కార్యకలాపాల్లో పాల్గొనేలా చేశారు. అయితే వీరికి గుర్రపు స్వారీ చేయించలేదు. గుర్రాలతో నేరుగా మమేకమయ్యే అవకాశమూ కల్పించలేదు. మూడో బృందంలోని పిల్లలను నిరీక్షణ జాబితాలో ఉంచి, అధ్యయన కాలంలో ఈ రెండు విధానాల్లోనూ పాల్గొననివ్వలేదు.

ఫలితాలు ఎలా వచ్చాయి..

గుర్రపు స్వారీ చేసిన పిల్లల్లో హైపర్‌యాక్టివిటీ తగ్గుదల మిగతా రెండు బృందాలతో పోలిస్తే గణనీయంగా ఎక్కువగా కనిపించింది. అయితే ప్రయోజనాలు గుర్రపు స్వారీ చేసిన పిల్లలకే పరిమితం కాలేదు. గుర్రాలకు సంబంధించిన కార్యకలాపాల్లో పాల్గొన్న రెండు బృందాల పిల్లల్లోనూ, నిరీక్షణ జాబితాలో ఉన్న పిల్లలతో పోలిస్తే చిరాకు తగ్గడం, భావోద్వేగాలను నియంత్రించుకోవడం, సామాజికంగా మెలగడం వంటి అంశాల్లో మెరుగుదల కనిపించింది. గుర్రపు స్వారీతోపాటు, గుర్రాలకు సంబంధించిన క్రమబద్ధమైన కార్యకలాపాలు కూడా పిల్లలకు ప్రయోజనం కలిగిస్తాయని ఈ ఫలితాలు సూచిస్తున్నాయి. పిల్లలు, గుర్రాల మధ్య పరస్పర చర్యలు వారి ప్రవర్తన, భావోద్వేగ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం కల్పిస్తాయని పరిశోధకులు భావిస్తున్నారు. సాధారణ వైద్య చికిత్సా వాతావరణానికి భిన్నంగా ఉండే ఈ అనుభవం పిల్లలపై సానుకూల ప్రభావం చూపిస్తుందని చెబుతున్నారు.

గుర్రాలు, పిల్లల మధ్య బంధం..

యూనివర్సిటీ ఆఫ్ కొలరాడో అన్‌షుట్జ్‌లో మనోరోగ శాస్త్ర విభాగం ప్రొఫెసర్‌గా, చిల్డ్రన్స్ హాస్పిటల్ కొలరాడోలో లైసెన్స్ పొందిన క్లినికల్ సైకాలజిస్ట్‌గా పనిచేస్తున్న రాబిన్ గాబ్రియెల్స్ మాట్లాడుతూ, గుర్రాలు పిల్లలను సహజంగా అంగీకరిస్తాయని, వారి శరీర భాషకు స్పందిస్తాయని వివరించారు.

గుర్రాలతో మమేకమయ్యే సమయంలో పిల్లలు తమ శరీర భాషపై శ్రద్ధ పెట్టడం, మరో జీవి స్పందనలను అర్థం చేసుకోవడం, సంభాషణ నైపుణ్యాలను పెంపొందించుకోవడం, భావోద్వేగాలను నియంత్రించుకోవడం వంటి అంశాలను అభ్యసిస్తారు. గుర్రపు స్వారీ చేయాలంటే గుర్రంపై దృష్టి పెట్టడం, సూచనలను పాటించడం, శరీర కదలికలను సమన్వయం చేసుకోవడం అవసరం. ఇవి ఏకాగ్రత, శారీరక నియంత్రణ, ప్రవర్తనా నియంత్రణకు సంబంధించిన నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు తోడ్పడతాయి. అయితే ఈ ప్రయోజనాలకు కారణమవుతున్న నిర్దిష్ట అంశాలేమిటో తెలుసుకోవడానికి మరింత పరిశోధన అవసరమని శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు.

ప్రయోజనాల కోసం గుర్రపు స్వారీ తప్పనిసరా?

ఈ అధ్యయనంలో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే, గుర్రపు స్వారీ చేయకపోయినా కొన్ని ప్రయోజనాలు కనిపించడం. గుర్రపు స్వారీ చేయని బృందంలోని పిల్లలు కూడా గుర్రాల శిక్షణ కేంద్రంలో వివిధ కార్యకలాపాల్లో పాల్గొన్నారు. ఇందులో గుర్రాల గురించి తెలుసుకోవడం, నిజమైన గుర్రం పరిమాణంలో తయారు చేసిన బొమ్మ గుర్రాన్ని ఉపయోగించడం వంటి కార్యక్రమాలు ఉన్నాయి. జంతువుల దగ్గర ఉండడానికి ఇష్టపడని పిల్లలకు, శారీరకంగా గుర్రపు స్వారీకి ఇంకా సిద్ధంగా లేని వారికి లేదా భద్రతాపరమైన కారణాలతో స్వారీ చేయలేని వారికి ఈ విధానం ఉపయోగపడే అవకాశం ఉంటుంది. గుర్రాల సమీపంలో ఉండడం వల్ల పిల్లలు సాధారణ వైద్య చికిత్సా వాతావరణానికి భిన్నమైన పరిసరాల్లో సంభాషణ, భావోద్వేగ నియంత్రణ వంటి నైపుణ్యాలను అభ్యసించవచ్చని గాబ్రియెల్స్ పేర్కొన్నారు. ప్రతి చిన్నారి అవసరాలు, సౌకర్యానికి అనుగుణంగా గుర్రాలతో కూడిన చికిత్సా కార్యక్రమాలను రూపొందించే అవకాశాన్ని ఈ అధ్యయన ఫలితాలు సూచిస్తున్నాయి.




గత పరిశోధన ఫలితాలను మరోసారి పరీక్షించిన శాస్త్రవేత్తలు..

గతంలో తమ పరిశోధనల్లో గుర్తించిన ప్రయోజనాలు మరో ప్రాంతంలోనూ కనిపిస్తాయా అనే అంశాన్ని పరీక్షించడం ఈ తాజా అధ్యయనం లక్ష్యాల్లో ఒకటి. గత పరిశోధనల్లో ఎనిమిది నుంచి పది వారాల పాటు చికిత్సలో భాగంగా గుర్రపు స్వారీ చేయడం ఆటిజం ది టాప్ అనే చికిత్సా గుర్రపు స్వారీ కేంద్రంలో నిర్వహించారు. అలాగే ఈసారి వేరే పిల్లలు, శిక్షకులు, గుర్రాలను ఉపయోగించారు. భిన్నమైన వాతావరణంలోనూ ముఖ్యంగా గుర్రపు స్వారీ చేసిన పిల్లల్లో హైపర్‌యాక్టివిటీ తగ్గుదల కనిపించడం, ఈ విధానంపై మరింత పరిశోధన చేయాల్సిన అవసరాన్ని బలపరుస్తోంది.ఆటిజం ఉన్న పిల్లల్లో, ముఖ్యంగా హైపర్‌యాక్టివిటీ సమస్యను ఎదుర్కొంటున్న వారిలో, చికిత్సలో భాగంగా గుర్రపు స్వారీ ఒక ఆశాజనకమైన అదనపు విధానంగా కనిపిస్తోంది. గుర్రపు స్వారీ చేసిన పిల్లల్లో హైపర్‌యాక్టివిటీ తగ్గుదల ఎక్కువగా కనిపించగా, గుర్రపు స్వారీ చేసిన, చేయని రెండు బృందాల్లోనూ చిరాకు తగ్గడం, భావోద్వేగ నియంత్రణ, సామాజిక నైపుణ్యాల్లో మెరుగుదల కనిపించింది. అయితే తుది నిర్ధారణలకు రావడానికి మరింత పరిశోధన అవసరం. ఇటువంటి చికిత్సా కార్యక్రమాల్లో పిల్లలను చేర్చే ముందు తల్లిదండ్రులు వైద్య నిపుణులతో చర్చించి, చిన్నారి వ్యక్తిగత అవసరాలు, భద్రత, ఆసక్తులను పరిగణనలోకి తీసుకోవాలి.

డేటింగ్ యాప్స్..

ప్రేమ ముసుగులో మోసాలు!

ప్రేమ, స్నేహం, పెళ్లి పేరుతో పరిచయాలు పెంచుకుని నమ్మకం సంపాదించడం.. ఆ తర్వాత డబ్బు గుంజడం, వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేయడం, ప్రైవేట్ ఫొటోలు, వీడియోలతో బెదిరించడం.. ఆన్‌లైన్ మోసగాళ్లు అనుసరిస్తున్న పద్ధతులివి. ప్రతి పరిచయమూ మోసపూరితమైనది కాకపోయినా, అవతలి వ్యక్తి నిజమైన వివరాలు తెలియని పరిస్థితుల్లో గుడ్డిగా నమ్మడం ప్రమాదకరం.



మోసగాళ్లు మొదట ఆప్యాయంగా మాట్లాడుతూ, తమ కుటుంబం, ఉద్యోగం, ఆర్థిక స్థితి గురించి నమ్మకం కలిగించే కథలు చెబుతారు. కొద్దిరోజుల్లోనే ప్రేమను ప్రకటించి, భవిష్యత్తుపై హామీలిస్తారు. ఆ తర్వాత అనారోగ్యం, ప్రమాదం, అత్యవసర ప్రయాణం వంటి కారణాలతో డబ్బు అడుగుతారు. మరికొందరు అధిక లాభాల ఆశ చూపి నకిలీ ట్రేడింగ్ యాప్‌లలో పెట్టుబడులు పెట్టిస్తారు. మొదట లాభాలు వచ్చినట్లు చూపించి, పెద్ద మొత్తాలు జమయ్యాక డబ్బు ఉపసంహరణను నిలిపివేస్తారు. ఇతరుల ఫొటోలతో నకిలీ ఖాతాలు సృష్టించడం, ఉద్యోగం, కుటుంబ నేపథ్యం గురించి తప్పుడు వివరాలు ఇవ్వడం కూడా మోసగాళ్ల పద్ధతులే.

మోసపు సంకేతాలివే...

- పరిచయమైన కొద్ది రోజుల్లోనే ప్రేమను ప్రకటించడం, పెళ్లి హామీలివ్వడం.
- వ్యక్తిగత వివరాలు, ఇంటి చిరునామా, కుటుంబ సమాచారం తెలుసుకోవడానికి తొందరపడటం.
- ప్రైవేట్ ఫొటోలు, వీడియోలు పంపాలని లేదా వీడియో కాల్‌లో అభ్యంతరకరంగా ప్రవర్తించాలని ఒత్తిడి చేయడం.
- అనారోగ్యం, ప్రమాదం, అత్యవసర పరిస్థితుల పేరుతో డబ్బు అడగడం.
- తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని చెప్పి పెట్టుబడులకు ప్రోత్సహించడం.
- బ్యాంకు వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీ, యూపీఐ పిన్ అడగడం.
- గుర్తుతెలియని లింకులు తెరవాలని, ఫైళ్లు డౌన్‌లోడ్ చేయాలని లేదా యాప్‌లు ఇన్‌స్టాల్ చేయాలని చెప్పడం.
- ఉద్యోగం, నివాసం, కుటుంబ నేపథ్యం గురించి పరస్పర విరుద్ధమైన వివరాలు ఇవ్వడం.
- పరిచయాన్ని రహస్యంగా ఉంచాలని, కుటుంబ సభ్యులు లేదా స్నేహితులతో చెప్పవద్దని ఒత్తిడి చేయడం.
- వెంటనే నిర్ణయం తీసుకోవాలని తొందరపెట్టడం, ప్రశ్నిస్తే కోపగించడం లేదా భావోద్వేగాలతో బ్లాక్‌మెయిల్ చేయడం.
- వ్యక్తిగత ఫొటోలు, చాటింగ్ వివరాలను బయటపెడతానని బెదిరించి డబ్బు డిమాండ్ చేయడం.

ఈ సంకేతాల్లో ఏవైనా కనిపిస్తే అప్రమత్తంగా ఉండాలి. ఒక్క సంకేతంతోనే మోసమని నిర్ధారించలేకపోయినా, అనుమానాస్పద పరిస్థితుల్లో డబ్బు లేదా వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోకూడదు.

భద్రతకు జాగ్రత్తలు

ఇంటి చిరునామా, కార్యాలయం, రోజువారీ ప్రయాణ వివరాలు, కుటుంబ సమాచారం వంటి వ్యక్తిగత విషయాలను అపరిచితులతో పంచుకోకూడదు. ప్రైవేట్ ఫొటోలు, వీడియోలు పంపడం మానుకోవాలి. ప్రొఫైల్ ఫొటోలను మాత్రమే నమ్మకుండా, అవతలి వ్యక్తి చెప్పే వివరాలను స్వతంత్రంగా ధ్రువీకరించాలి. డబ్బు అడిగితే వెంటనే పంపకుండా, పెట్టుబడుల ప్రతిపాదనలను విశ్వసనీయమైన మార్గాల్లో పరిశీలించాలి. తెలియని లింకులు, ఫైళ్లు, యాప్‌లకు దూరంగా ఉండాలి.

చాటింగ్ లేదా వీడియో కాల్ ద్వారా పొందిన చిత్రాలను మార్ఫింగ్ చేసి బెదిరించడం, వాటిని కుటుంబ సభ్యులకు పంపుతామని చెప్పి డబ్బు వసూలు చేయడం వంటి సైబర్ నేరాలూ జరుగుతున్నాయి. ఇలాంటి బెదిరింపులకు భయపడి డబ్బు చెల్లిస్తే మరిన్ని డిమాండ్లు ఎదురయ్యే అవకాశం ఉంది.

మోసపోతే..

వెంటనే ఫిర్యాదు

డబ్బు మోసం జరిగితే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలి. cybercrime.gov.in పోర్టల్‌లో ఫిర్యాదు చేయడంతోపాటు బ్యాంకుకు సమాచారం ఇవ్వాలి. చాటింగ్ వివరాలు, ప్రొఫైల్ లింకులు, ఫోన్ నంబర్లు, లావాదేవీల రసీదులు, బెదిరింపు సందేశాలను ఆధారాలుగా భద్రపరచాలి. ప్రైవేట్ చిత్రాలతో బెదిరింపులు ఎదురైతే పోలీసులను సంప్రదించాలి. డబ్బు తిరిగి ఇప్పిస్తామని చెప్పి మరింత డబ్బు అడిగే వ్యక్తులను నమ్మకూడదు.

ఆన్‌లైన్ పరిచయాల్లో అప్రమత్తతే రక్షణ. ప్రేమ, స్నేహం పేరుతో వచ్చే ప్రతి మాటనూ నిజమని నమ్మకుండా, వ్యక్తిగత సమాచారం, ఆర్థిక వివరాలు, ప్రైవేట్ చిత్రాల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి. అనుమానం వచ్చినప్పుడు దూరంగా ఉండి నిజానిజాలను పరిశీలించడమే సురక్షితం.



శనగపిండి తయారీ ఇలా..

పండుగ వేళ రకరకాల పిండివంటలు తయారుచేసుకుంటారు. శనగపిండితో తయారుచేసుకునే కఢీ, పకోడీలు, చిల్లా, కారప్పూస వంటి చిరుతిళ్లు, శనగపిండి రొట్టెలు, హల్వా తయారీని ఎక్కువమంది ఇష్టపడతారు. శరీరానికి ప్రోటీన్ అందించే ఆహార పదార్థాల్లో శనగపిండి ఒకటి. దుకాణాల్లో ప్యాకెట్ల రూపంలో శనగపిండి సులభంగా లభిస్తున్నప్పటికీ, ఇంట్లోనే కొద్ది నిమిషాల్లో తాజా శనగపిండిని తయారు చేసుకుంటే ఆరోగ్యానికి ఆరోగ్యం.. రుచికి రుచి ఉంటుంది.

శనగపిండి తయారీ కోసం 150 గ్రాముల శనగపప్పు, 60 గ్రాముల బియ్యం, 40 గ్రాముల ఎర్ర కందిపప్పు, 40 గ్రాముల పెసరపప్పు తీసుకోవాలి. శనగపప్పుతోపాటు ఇతర పప్పులు, బియ్యం కలపడం వల్ల పిండి రుచిలో మార్పు వస్తుంది. ఈ పదార్థాలను సరైన పరిమాణాల్లో తీసుకుని ఒక ప్లేట్‌లో సిద్ధంగా ఉంచుకోవాలి. ముందుగా బాణాలిని వేడి చేసి తీసుకున్న పదార్థాలను అందులో వేయాలి. తక్కువ మంటపై నాలుగు నుంచి ఐదు నిమిషాల పాటు పొడిగా వేయించాలి. మధ్యమధ్యలో కలుపుతూ వేయించుకోవాలి. వేయించిన తర్వాత వాటిని ఒక ప్లేట్‌లోకి తీసుకుని పూర్తిగా చల్లారనివ్వాలి. చల్లారిన వాటిని మిక్సీ జార్‌లో వేసి మెత్తని పొడిగా పట్టుకోవాలి. పిండిలో గరుకుదనం లేకుండా జల్లెడ పట్టుకోవాలి.


నిల్వ చేసే విధానం

ఇలా తయారైన తాజా శనగపిండిని గాలి చొరబడని డబ్బాలో నిల్వ చేసుకోవచ్చు. ఇంట్లోనే పిండి తయారు చేసుకోవడం వల్ల అవసరమైన పరిమాణంలో సిద్ధం చేసుకోవచ్చు. అయితే పిండి నాణ్యత, నిల్వ సామర్థ్యం కోసం ఉపయోగించే పప్పులు, బియ్యం శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. వేయించిన పదార్థాలు పూర్తిగా చల్లారిన తర్వాతే పొడి పట్టి, పొడిగా ఉండే గాలి చొరబడని డబ్బాలో భద్రపరుచుకోవాలి.



బికినీలో ఖుషీ..

హాట్ హాట్‌గా శ్రీదేవి చిన్న కుమార్తె



బాలీవుడ్ యంగ్ బ్యూటీ, స్టార్ కిడ్ ఖుషీ కపూర్ పరిచయం అక్కర్లేని పేరు. దివంగత నటి శ్రీదేవి రెండో కుమార్తెగా, హీరోయిన్ జాన్వీ కపూర్ సోదరిగా ఆమె అందరికీ సుపరిచితమే. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉండే ఖుషీ, తన లేటెస్ట్ ఫొటోలు, ఫ్యాషన్ అప్‌డేట్స్‌తో అభిమానులను ఆకట్టుకుంటోంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఖుషీ షేర్ చేసిన గ్లామరస్ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. మాల్దీవుల్లోని జేడబ్ల్యూ మారియట్ రిసార్ట్‌లో వెకేషన్‌ను ఆస్వాదించిన ఆమె, అక్కడ గడిపిన ఆహ్లాదకరమైన క్షణాలను అభిమానులతో పంచుకుంది. 'నో ఫ్లేస్ ఐ వుడ్ రాథర్ బి' అనే క్యాప్షన్‌తో పోస్ట్ చేసిన ఈ ఫొటోల్లో టూపీస్ బికినీలో ఖుషీ సందడి చేసింది. బీచ్ అందాల నడుమ సెల్ఫీలు, స్టైలిష్ ఫోజులతో తన గ్లామర్‌ను ప్రదర్శించింది. ఖుషీ లేటెస్ట్ లుక్, ఫ్యాషన్ సెన్స్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఫొటోలు పోస్ట్ చేసిన కొద్దిసేపటికే అభిమానుల నుంచి లైకులు, కామెంట్లు వెల్లువెత్తాయి. ఆమె అందాన్ని ప్రశంసిస్తూ నెటిజన్లు ఆసక్తికరమైన కామెంట్లు చేస్తున్నారు. 'హర్ బ్యూటీ ఈజ్ అన్‌రియల్', 'ఫేస్ కార్డ్ నెవర్ డిక్లైన్డ్' అంటూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. మరికొందరు సరదా వ్యాఖ్యలతో కామెంట్ సెక్షన్‌ను సందడిగా మార్చారు. సినిమాలకే పరిమితం కాకుండా సోషల్ మీడియాలోనూ తనదైన గుర్తింపు సంపాదించుకుంటున్న ఖుషీ కపూర్, ప్రతి ఫొటోషూట్‌తో అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. తాజాగా మాల్దీవుల వెకేషన్ ఫొటోలు కూడా నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి.

గ్రీన్ డ్రెస్‌లో మెరిసిన అనశ్వర రాజన్

'ఇట్లు అర్జున' ప్రెస్‌మీట్‌లో అందాలతో సందడి



యంగ్ బ్యూటీ అనశ్వర రాజన్ గ్రీన్ డ్రెస్‌లో అందంగా మెరిసి అభిమానులను ఆకట్టుకుంది. 'ఇట్లు అర్జున' సినిమా ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న ఆమె తన స్టైలిష్ లుక్‌తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సంప్రదాయానికి ఆధునికతను జోడించిన తన అందమైన వస్త్రధారణతో కెమెరాల దృష్టిని ఆకర్షించింది. తన సహజమైన అందం, ఆకట్టుకునే చిరునవ్వుతో అనశ్వర రాజన్ ఈ కార్యక్రమంలో సందడి చేసింది. ఆమె ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో అభిమానులను అలరిస్తున్నాయి. గ్రీన్ డ్రెస్‌లో అనశ్వర లుక్ బాగుందంటూ నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.

మినీ స్కర్ట్‌లో క్యూట్ శెట్టి

నెటిజన్లను ఫిదా చేస్తున్న రాధిక



టాలీవుడ్‌లో 'రాధిక' అనగానే యూత్‌కు వెంటనే గుర్తొచ్చే పేరు నేహా శెట్టి. 'డీజే టిల్లు' సినిమాతో యువతలో భారీ క్రేజ్ సంపాదించుకున్న ఈ బ్యూటీ, తన స్టైలిష్ లుక్స్‌తో సోషల్ మీడియాలోనూ సందడి చేస్తోంది. వరుస సినిమాలతో వెండితెరపై అలరిస్తూనే, ఇన్‌స్టాగ్రామ్‌లో ఫ్యాషన్ ఫొటోషూట్లతో అభిమానులను ఆకట్టుకుంటోంది. తాజాగా నేహా శెట్టి షేర్ చేసిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఎరుపు రంగు బ్యాక్‌గ్రౌండ్‌లో ఫ్లోరల్ ఆఫ్‌షోల్డర్ క్రాప్ టాప్, డెనిమ్ మినీ స్కర్ట్ ధరించి స్టైలిష్ ఫోజులతో మెరిసిపోయింది. 'కాట్ బీయింగ్ క్యూట్' అనే క్యాప్షన్‌తో ఈ ఫొటోలను అభిమానులతో పంచుకుంది. ట్రెండీ అవుట్‌ఫిట్‌కు సింపుల్ మేకప్, లూజ్ హెయిర్ జత చేసి తన లుక్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చుకుంది. ముఖ్యంగా ఆమె చిరునవ్వు, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ ఫొటోలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్లామర్‌తో పాటు తనదైన స్టైల్‌ను మేళవించి అభిమానులను ఫిదా చేస్తోంది. నేహా శెట్టి ఫొటోలు పోస్ట్ చేసిన వెంటనే అభిమానుల నుంచి లైకులు, కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి. క్యూట్‌నెస్, స్టైలిష్ లుక్‌తో మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది ఈ 'రాధిక'.

'వాల్ ఆఫ్ ఇండియన్ హాకీ' బయోపిక్‌లో ప్రియాంక చోప్రా?

- సవితా పునియా పాత్రలో గ్లోబల్ స్టార్
- మేరీకోమ్ బయోపిక్‌తో మెప్పించిన పీసీపై మరోసారి చర్చ



భారత మహిళల హాకీ జట్టులో కీలక గోల్‌కీపర్‌గా గుర్తింపు పొందిన సవితా పునియాను 'వాల్ ఆఫ్ ఇండియన్ హాకీ'గా పిలుస్తారు. ప్రత్యర్థుల దాడులను సమర్థంగా అడ్డుకుంటూ గోల్‌పోస్ట్ వద్ద గోడలా నిలవడం ఆమెకు ఈ గుర్తింపును తెచ్చిపెట్టింది. రెండు దశాబ్దాలకు పైగా హాకీ రంగంలో కొనసాగుతున్న ఆమె.. భారత్ తరపున 326 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో ప్రాతినిధ్యం వహించి, అత్యధిక మ్యాచ్‌లు ఆడిన భారత మహిళా హాకీ క్రీడాకారిణిగా గుర్తింపు పొందారు. ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం సాధించడంలో కీలక పాత్ర పోషించిన సవితా పునియా.. భారత మహిళల హాకీ జట్టు పురోగతికి తనవంతు కృషి చేశారు. క్రీడారంగంలో ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది.

మేరీకోమ్‌గా మెప్పించిన ప్రియాంక

గతంలో ప్రముఖ భారత బాక్సర్ మేరీకోమ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన బయోపిక్‌లో ప్రియాంక చోప్రా నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. క్రీడాకారిణి పాత్రలో ఆమె నటనకు గుర్తింపు లభించింది. ఈ నేపథ్యంలో మరో మహిళా క్రీడాకారిణి జీవిత కథ వెండితెరపైకి వస్తే ప్రియాంక నటిస్తారా? అన్న ఆసక్తి నెలకొంది. ప్రియాంక చోప్రా సినీ ప్రయాణం తనకు స్ఫూర్తినిస్తుందని సవితా పునియా పేర్కొన్నారు. తన జీవితంపై సినిమా తీయాలనే ఆలోచన ప్రస్తుతం లేదని చెబుతూనే, ఒకవేళ బయోపిక్ తెరకెక్కితే ప్రియాంక తన పాత్రకు న్యాయం చేయగలరనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

కింగ్ ఆఫ్ రొమాన్స్ తోనే పెళ్లి

మనసులో మాట చెప్పిన మృణాల్ ఠాకూర్



మృణాల్ ఠాకూర్ ఇంతవరకూ ఎవరితోనూ ప్రేమలో పడలేదు. రిలేషన్ షిప్ లో ఉన్నట్లు కథనాలు ఎక్కడా రాలేదు. అమ్మడు దృష్టి అంతా సినిమాలపైనే ఉంది. అందులోనే తాను నటించే సినిమా ఏదైనా? వినూత్నంగా ఉండాలి. అందులోనూ అమ్మడి పాత్ర రెగ్యులర్ హీరోయిన్ పాత్రలకు భిన్నంగా ఉండాలి. వృత్తి పట్ల ఇంత ప్రోఫెషనల్ గా ఉన్న మృణాల్ వ్యక్తిగత జీవితంలో..అందులోనూ జీవిత భాగస్వామి విషయంలో ఇంకెంత జాగ్రత్తగా...ఫ్యాషనేట్ గా ఉంటుందన్నది చెప్పాల్సిన పనిలేదు మరి మృణాల్ మనసు దోచుకునే చెలికాడు ఎపరు? అతడు ఎలా ఉండాలి? అంటే అమ్మడి మాటల్ని బట్టి ఓ క్లారిటీ పస్తుంది. జీవిత భాగస్వామి షారూక్ ఖాన్ సినిమాల్లోని రొమాంటిక్ పాత్రల పలె ఉండాలని.. అప్పుడే తాను ప్రేమకు, పెళ్లికి ఓకే చెబుతానని ఓ కామెంట్ విసిరింది. షారుక్ ఖాన్ అంటే నటుడు మాత్రమే కాదు. ఆయన ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్ల మంది హృదయాలలో కింగ్ ఆఫ్ రొమాన్స్. షారూక్ ఖాన్ తెరపై కనిపించిన తీరు.. పలికించిన హావభావాలు.. హీరోయిన్లను ప్రేమించే విధానం ఎవరినైనా కట్టిపడేస్తాయి. నిజ జీవితంలో కూడా మృణాల్ రిలేషన్‌షిప్స్, ప్రేమ పట్ల చాలా క్లారిటీతో ఉన్నారని తెలుస్తోంది. తాత్కాలిక ఆకర్షణల కంటే షారూక్ సినిమాల్లో చూపించే అంకితభావం, నిస్వార్థమైన ప్రేమ, గౌరవం భాగస్వామిలో ఉండాలని భావిస్తున్నట్లు కనిపిస్తుంది. ప్రాక్టికల్ రిలేషన్‌షిప్స్ పెరుగుతున్న తరుణంలో మృణాల్ ఇప్పటికీ ఆ క్లాసిక్, మ్యాజికల్ లవ్‌ను నమ్మడం విశేషం. బాలీవుడ్ నుంచి సౌత్ సినిమా వరకు తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మృణాల్, సెలబ్రిటీ హోదాను పక్కన పెట్టి సాధారణ అమ్మాయిలా కలల రాకుమారుడి గురించి మాట్లాడటం అభిమానులను ఆకట్టుకుంటోంది.

Printed, Published and Owned by Kothinti Devender Reddy, Published at 14-20-677/482, VVN Nagar, Madhapur, Hyderabad, Telangana- 500 033. Printed at SRI VENKATESWARA PRINTING SOLUTIONS, H.No.11-1/B/42, BPM Green Lands Colony, Shabari Gardens Back, Parvathapur, Medipally Mandal, Peerzadiguda, GHMC, Medchal-Malkajgiri District - 500098. **Editor : Kothinti Devender Reddy**. PRGI REGD NO.TGTEL/26/A1335. Mail ID: janaganamanadaily@gmail.com, Ph:040-29701155